GSTIN-NO:36FKPSI308PIZX
epaper:tmedia.net.in
# టి-మీడియా
సామాజికం... ప్రజల పక్షం
మెయిన్
Spot Speed NEWS
T MEDIA
న్యూస్ ఏజెన్సీ & మీడియా కన్సల్టెన్సీ
APGVB రోడ్, మామిళ్ళగూడెం, ఖమ్మం. సెల్ : 8919710365
మా సేవలు : ఉపన్యాసాలకు పాయింట్లు, ప్రెస్ నోట్స్, ప్రత్యేక సంచికలు, యాడ్ డిజైన్స్, పేజ్ మేకింగ్
Please Subscribe : tmedia.net.in
సంపుటి : 6 | సంచిక : 231 | ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ | గురువారం 04-04-2024 | పేజీలు : 4



## రైతులకు తక్షణమే రూ.2 లక్షల రుణమాఫీ చేయండి

### - ఎమ్మెల్యే హరీశ్ రావు

**టీ మీడియా, ఏప్రిల్ 3, హైదరాబాద్:** రైతులకు తక్షణమే రూ.2లక్షల రణమాఫీ చేయాలని సిద్ధిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు డిమాండ్ చేశారు. అధికారంలోకి రాగానే రైతు రుణాలు మాఫీ చేస్తామని ప్రకటించారని, నాలుగు నెలలవుతున్నా ఒక్క రైతుకు కూడా మాఫీ కాలేదని విమర్శించారు. రైతులకు బ్యాంకులు నోటీసుల మీద నోటీలు ఇస్తూ కిస్తీ చెల్లింలచాలంటున్నాయని, తీసుకున్న రుణాలకు వడ్డీ చెల్లించి తీరాల్సిందేనని ఒత్తిడి చేస్తున్నాయని చెప్పారు. ఆర్థిక భారంతో రైతులు తీవ్ర ఆందోళన చెందుకున్నారని తెలిపారు. అందువల్ల రూ.2 లక్షల రుణమాఫీ ఎప్పట్లోగా చేస్తారో స్పష్టం చేయాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి హరీశ్ లేఖ రాశారు. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే డిసెంబర్ 9 నాడే 2 లక్షల రూపాయల రుణమాఫీ ఒకేసారి చేస్తామని మీరు ఎన్నికల మేనిఫెస్టోలో హామీ ఇచ్చారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో లక్ష రూపాయల రుణమాఫీ పొందిన రైతులు కూడా మళ్లీ బ్యాంకులకు వెళ్లి 2 లక్షల రూపాయల రుణాలు తీసుకోవాలని మీరే స్వయంగా పిలుపునిచ్చారు. మీ మాటను నమ్మి రాష్ట్రంలోని లక్షలాది మంది రైతులు బ్యాంకుల నుంచి పంట రుణాలు తీసుకున్నారు. డిసెంబర్ 9 నాడు మీరు ప్రకటించినట్టుగా రుణమాఫీ జరగలేదు. మీరు అధికారంలోకి వచ్చి దాదాపు 4 నెలలు కావొస్తున్నది. అయినప్పటికీ ఒక్క రైతుకు కూడా ఒక్క రూపాయి రుణ మాఫీ కాలేదు. రాష్ట్రంలో ఈ నాలుగు నెలల కాలంలో 209 మంది అన్నదాతలు చనిపోయారు. రుణమాఫీ విషయంలో బ్యాంకర్ల ఒత్తిళ్లు, వేధింపులకు తట్టుకోలేక ప్రాణం తీసుకోవాల్సిన దుస్థితి ఏర్పడింది" అని హరీశ్‌రావు పేర్కొన్నారు.

# బిజెపి గూటికి చేరితే పునీతులే

## -23 మంది ప్రతిపక్ష నేతలపై 'నో యాక్షన్ '

**టీ మీడియా, ఏప్రిల్ 3,న్యూఢిల్లీ :** అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న ప్రతిపక్ష నేతలు బిజెపి గూటికి చేరితే పునీతులైనట్లేనని మరోసారి నిర్ధారణైంది. తాజాగా అవినీతి కేసులను ఎదుర్కొన్న 25 మంది నేతలు బిజెపి గూటికి చేరడంతో కేసుల నుండి ఉపశమనం పొందినట్లు టీ మీడియా విచారణలో తేలింది. బిజెపి కండువా కప్పుకుంటే చట్టం కూడా తన తీరుని మార్చుకుంటుందని స్పష్టమైంది. కేంద్ర దర్యాప్తు సంస్థలైన ఇడి, సిబిఐలను మోడీ ప్రభుత్వం దుర్వినియోగం చేస్తోందంటూ ప్రతిపక్షాలు వ్యాఖ్యానిస్తున్న సంగతి తెలిసిందే. బిజెపిని 'వాషింగ్ మెషీన్' గా ప్రతిపక్షాలు ఎద్దేవా చేశాయి.2014 నుండి, అవినీతి కేసులపై కేంద్ర ఏజెన్సీల నుండి దాడులను ఎదుర్కొంటున్న 25 మంది ప్రముఖ రాజకీయ నేతలు బిజెపిలో చేరారు. వీరిలో పది మంది కాంగ్రెస్ నేతలు, ఎన్‌సిపి, శివసేన (విభజనకు ముందు) పార్టీల నుండి నలుగురేసి చొప్పున, టిఎంసి నుండి ముగ్గురు. టిడిపి నుండి ఇద్దరు, ఎస్‌పి, వైఎస్‌ఆర్‌సిపి నుండి ఒక్కొక్కరు చొప్పున ఉన్నారు. వీటిలో 23 కేసుల్లో, వారి రాజకీయ ఎత్తుగడలతో ఇడి, సిబిఐ నుండి ఉపశమనం పొందినట్లు విచారణలో తేలింది.వీటిలో మూడు కేసులను మూసివేయబడ్డాయి. మరో 20 మందిపై కేసు విచారణను తాత్కాలికంగా నిలిపివేశారు. ఈ జాబితాలో ఉన్న ఆరుగురు రాజకీయ నేతలు సార్వత్రిక ఎన్నికలకు కొన్ని వారాల ముందు బిజెపిలో చేరడం గమనార్హం.2014లో మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనంతరం 95 శాతం మంది ప్రముఖ ప్రతిపక్ష నేతలు ఇడి, సిబిఐ దాడులను ఎదుర్కొన్నారని ఇండియన్ ఎక్స్‌ప్రెస్ 2022లో వెల్లడించింది.వరుసగా 2022, 2023 సంవత్సరాలలో మోడీ ప్రభుత్వం మహారాష్ట్ర రాజకీయాలను టార్గెట్ చేసింది. 2022లో ఏక్‌నాథ్ షిండే వర్గం శివసేనపై తిరుబాటు ప్రకటించి, మహా వికాస్ అఘాడీ (కాంగ్రెస్, శివసేన, ఎన్‌సిపి)లో ప్రభుత్వాన్ని కూల్చివేసింది. తర్వాత బిజెపితో చేతులు కలపడంతో షిండే, ఫడ్నవీస్ సిఎం, డిప్యూటీ సిఎంలుగా కొత్త ప్రభుత్వం ఏర్పాటైంది. మరుసటి ఏడాది ఎన్‌సిపిలో చీలికలు తీసుకువచ్చిన అజిత్ పవార్ వర్గం.. ఎన్‌డిఎ కూటమిలో చేరింది. దీంతో ఎన్‌సిపి నేతలు అజిత్ పవార్, ప్రఫుల్ పటేల్‌లపై కేసులను మూసివేసినట్లు నివేదికలు వెల్లడించాయి. 25 మందిలో మహారాష్ట్రకు చెందిన 12 మంది ప్రముఖ నేతలు ఉన్నారు. వీరిలో 11 మంది 2022, ఆ తర్వాత ఏడాదిలో శివసేన, కాంగ్రెస్, ఎన్‌సిపికి చెందిన నలుగురితో సహా బిజెపి తీర్థం పుచ్చుకోవడం గమనార్హం.

**'అవినీతి మార్కు' ని ఎదుర్కొన్న నేతలు**

ఈ 25 మందిలో ఆంధ్రప్రదేశ్‌కు చెందిన ముగ్గురు నేతలు బిజెపిలో చేరి అవినీతి మార్కుని వదిలించుకున్నారు. వీరిలో టిడిపి నుండి ఇద్దరు, వైసిపి నుండి ఒకరు ఉన్నారు. ప్రస్తుతం ఎపిలో అసెంబ్లీ ఎన్నికలు కూడా జరగనున్నాయి. టిడిపి, వైసిపిల్లో అవినీతి ఆరోపణలు ఎదుర్కొని బిజెపిలో చేరిన సుజనాచౌదరి, సిఎం రమేష్, కె. గీతలను ప్రస్తుత ఎన్నికల్లో అభ్యర్థులుగా బిజెపి ప్రకటించింది.రూ.100 కోట్ల నగదు అవతవకలు జరిగాయంటూ టిడిపి ఎంపిగా ఉన్న సిఎం రమేష్‌కి చెందిన కంపెనీలపై 2018 అక్టోబర్‌లో ఐటి శాఖ దాడులు జరిపింది. దీంతో ఆయనపై అనర్హత వేటు వేయాలంటూ బిజెపి ఎంపి జివిఎల్.నరసింహారావు పార్లమెంట్ ఎథిక్స్ కమిటీకి లేఖ రాశారు. భారీ ఆర్థిక కుంభకోణాలతో 'ఆంధ్రా మాల్యాలు'గా పేరు గడించినందుకు ఆయనను ఎంపిగా తొలగించాలని ఆ లేఖలో పేర్కొన్నారు. అయితే 2019 జూన్‌లో సిఎం రమేష్ బిజెపి తీర్థం పుచ్చుకోవడంతో ఆయనపై ఐటి దాడులు నిలిచిపోయాయి. 2024 లోక్‌సభ ఎన్నికల్లో అనకాపల్లి ఎంపి అభ్యర్థిగా బరిలోకి దిగారు.

మాజీ కేంద్ర మంత్రి, మాజీ ఎంపి సుజనాచౌదరిపై మూడు ఎఫ్‌ఐఆర్‌లు ఉన్నాయి. బెస్ట్ అండ్ క్రాంప్టన్ ఇంజనీరింగ్ ప్రాజెక్ట్స్ లిమిటెడ్ (బిసిఇపిఎల్) సుజనా చౌదరికి చెందినవని, బ్యాంకుల కన్సార్టియం నుండి మోసపూరితంగా రూ. 360 కోట్లకు పైగా రుణాలు పొంది, డిఫాల్ట్ చేసిందని ఎఫ్‌ఐఆర్‌లు పేర్కొన్నాయి. 2016లో ఇడి కేసు నమోదు చేయగా, 2018 అక్టోబర్‌లో ఆయన కంపెనీలపై ఇడి దాడులు చేసింది. 2019 ఏప్రిల్‌లో రూ.315 కోట్లకు పైగా ఆస్తులను జప్తు చేసుకుంది. చార్జిషీటు నమోదైన అనంతరం 2019 జూన్‌లో బిజెపి కండువా కప్పుకోవడంతో ఈ కేసు తిరిగి విచారణకు వెళ్లింది. ప్రస్తుతం సుజనా చౌదరి విజయవాడ పశ్చిమ నియోజకవర్గం ఎమ్మెల్యేగా ఎన్నికల బరిలోకి దిగారు.వైసిపికి చెందిన కె.గీతను మార్చి 28న బిజెపి అరకు అభ్యర్థిగా ప్రకటిచింది. 2015 వైఎస్ఆర్‌సిపి ఎంపిగా ఉన్న సమయంలో వాస్తవాలను తప్పుగా చూపి, రూ.42 కోట్ల రుణాలు తీసుకుని పంజాబ్ నేషనల్ బ్యాంకును మోసం చేశారంటూ ఆమె సంస్థ విశ్వేశ్వర ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ప్రైవేట్ లిమిటెడ్‌పై కేసు నమోదైంది. గీత, ఆమె భర్త పి.రామకోటేశ్వరరావులపై 2015లో సిబిఐ చార్జిషీటు దాఖలు చేసింది. 2019 జులైలో బిజెపిలో చేరారు. దీంతో 2022 సెప్టెంబర్‌లో ప్రత్యేక కోర్టు ఇరువురికి ఐదేళ్ల జైలుశిక్ష విధించింది. ఆ వెంటనే తెలంగాణ హైకోర్టు జైలు శిక్షపై స్టే విధించడంతో పాటు బెయిల్‌పై విడుదల చేసింది. ఈ ఏడాది మార్చిలో తెలంగాణ హైకోర్టు జైలు శిక్షపై మరోసారి స్టే విధించింది. ప్రస్తుతం తెలంగాణ హైకోర్టు స్టేను సిబిఐ సవాలు చేసింది.





## మంత్రి కొండా సురేఖకు లీగల్ నోటీసులు

**టీ మీడియా, ఏప్రిల్ 3, హైదరాబాద్:** పార్లమెంట్ ఎన్నికల ముందు తెలంగాణలో ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం తీవ్ర చర్చనీయాంశమవుతున్న విషయం తెలిసిందే. రోజురోజుకూ ఈ కేసు అనేక మలుపులు తిరుగుతోంది. అయితే మొదట్లో అధికారులకే పరిమితమైన కేసులో రాజకీయ నాయకుల ప్రాత ఉందని వార్తలు వస్తున్నాయి. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ నేతలు, మంత్రులు కేటీఆర్ పై ఆరోపణలు చేస్తూ సంచలన వ్యాఖ్యలు చేస్తున్నారు. ఈ నేపథ్యంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ రియాక్ట్ అయ్యారు. ట్యాపింగ్ వ్యవహారంలో తనకు సంబంధం లేని విషయాల్లో తన పేరును ప్రస్తావిస్తూ%రా%అవాస్తవాలతో కూడిన ఆరోపణలు చేసిన మంత్రి కొండా సురేఖ, ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి, కేకే మహేందర్ రెడ్డిలకు లీగల్ నోటీసులు పంపించారు.ట్యాపింగ్ అంశంలో ఏమాత్రం సంబంధం లేకపోయినా. పదే పదే తన పేరును కుట్రపూరితంగా ప్రస్తావిస్తున్నారని కేటీఆర్ మండిపడ్డారు. తన ప్రతిష్టకు భంగం కలిగించేలా మాట్లాడుతున్న వీరిపై న్యాయపరమైన చర్యలు తీసుకోనున్నట్లు కేటీఆర్ తెలిపారు. ఈ మేరకు వారికి లీగల్ నోటీసులు పంపించారు. వీరితో పాటు ఎలాంటి ఆధారాలు లేకుండా తన పేరును ప్రస్తావిస్తూ అసత్యాలు ప్రచారం చేసిన మరికొన్ని మీడియా ఎవి లో నంన్ధలకు, యూట్యూబ్ ఛానల్ లకు మరోసారి నోటీసులు పంపించారు. తనకు సంబంధం లేని అంశంలో తన పేరును, తమ పార్టీ పేరును ప్రస్తావిస్తే చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా కేటీఆర్ హెచ్చరించారు. ఈ విషయంలో ముఖ్యమంత్రి అయినా సరే వదిలిపెట్టేదే లేదని తేల్చిచెబుతూ.. వారం రోజుల్లోగా మంత్రి కొండా సురేఖ, యెన్నం శ్రీనివాస్ రెడ్డి, కేకే మహేందర్ రెడ్డిలు క్షమాపణ చెప్పాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. లేదంటే న్యాయపరమైన చర్యలు తప్పవని కేటీఆర్ ఈ సందర్భంగా హెచ్చరించారు. అయితే కేటీఆర్ లీగల్ నోటీసులపై కాంగ్రెస్ ఏవిధంగా రియాక్ట్ అవుతారనేది ఆసక్తిగా మారనుంది.

## 12 మంది రాజ్యసభ సభ్యుల ప్రమాణ స్వీకారం



**టీ మీడియా, ఏప్రిల్ 3,ఢిల్లీ:** రాజ్యసభకు కొత్తగా ఎన్నికైన సభ్యులు ఇవాళ బాధ్యతలు చేపట్టారు. బుధవారం ఉదయం ఉపరాష్ట్రపతి, రాజ్యసభ చైర్మన్ జగదీప్ ధన్‌ఖర్ కొత్త సభ్యులతో ప్రమాణం చేయించారు. కేంద్ర సమాచార, ప్రసార శాఖ సహాయ మంత్రి ఎల్ మురుగన్, ఆర్జేడీ నేత మనోజ్ కుమార్ ఝూ సహా మొత్తం 12 మంది సభ్యులు పెద్దల సభకు ఇవాళ ప్రమాణ స్వీకారం చేశారు.

కొత్తగా ప్రమాణ స్వీకారం చేసిన వారు.. ఎల్. మురుగన్- ధర్మశీల గుప్తా మనోజ్ కుమార్ ఝూ సంజయ్ యాదవ్ గోవింద్‌భాయ్ లాల్జీభాయ్ ధోలాకియా సుభాష్ చందర్ హర్ష్ మహాజన్ జీసీ చంద్రశేఖర్ అశోక్ సింగ్ చంద్రకాంత్ హండోరే మేధా విశ్రమ్ కులకర్ణ సాధన సింగ్

## పవన్ కల్యాణ్ కు అస్వస్థత

**టీ మీడియా, ఏప్రిల్ 3,అమరావతి:** పవన్ కల్యాణ్ తెనాలి పర్యటన రద్దయింది.



తెనాలిలో నిర్వహించాల్సిన రోడ్ షో, బహిరంగ సభను జనసేన రద్దు చేసింది. పవన్ కల్యాణ్ అస్వస్థతకు గురికావడమే దీనికి కారణం. ఆయన తీవ్ర జ్వరంతో బాధపడుతున్నారు. పిఠాపురంలో మండుటెండలో ప్రచారాన్ని నిర్వహించిన పవన్ అస్వస్థతకు గురయ్యారు. జ్వరంతో బాధపడుతున్న ఆయన%రా% చికిత్స కోసం హైదరాబాద్ కు పయనమయ్యారు. దీంతో, ఆయన ప్రచారానికి తాత్కాలికంగా బ్రేక్ పడింది.తెనాలితో పాటు, నెల్లిమర్లలో జరగాల్సిన పర్యటన కూడా వాయిదా పడింది.

# సెంటిమెంటును ఫాలో అవుతున్న కాంగ్రెస్..



### - తుక్కుగూడ బహిరంగ సభకు ఏర్పాట్లు

**టీ మీడియా, ఏప్రిల్ 3,హైదరాబాద్:**దేశ ముఖచిత్రాన్ని మార్చివేసే కీలకమైన లోక్‌సభ ఎన్నికలకు తెలంగాణ గడ్డ మీద నుంచే జంగ్ సైరన్ ఊదాలని కాంగ్రెస్ నిర్ణయించింది. పదేళ్ల పాటు ప్రతిపక్షంలో ఉన్న కాంగ్రెస్.. నరేంద్ర మోదీ నేతృత్వంలోని పదేళ్ల ఎన్డీఏ పాలనకు చరమగీతం పాడాలనే కృతనిశ్చయంతో ఉంది. ఈ క్రమంలోనే లోక్‌సభ ఎన్నికలకు సంబంధించిన మేనిఫెస్టోను తెలంగాణ గడ్డమీద, అదీ శాసనసభ ఎన్నికలకు సమరశంఖం పూరించిన తుక్కుగూడ వేదికగానే విడుదల చేయాలని నిర్ణయించింది. ఈ నెల 6వ తేదీన తుక్కుగూడలో 'జనజాతర' పేరిట నిర్వహించే భారీ బహిరంగ సభలో మేనిఫెస్టోతో పాటు తాము అధికారంలోకి వస్తే అమలు చేయనున్న అయిదు గ్యారంటీలను కాంగ్రెస్ అగ్ర నాయకత్వం ప్రకటించనుంది.

**భారీ బహిరంగ సభ..**

తుక్కుగూడలోని 60 ఎకరాల విశాలమైన మైదానంలో జన జాతర బహిరంగ సభను కాంగ్రెస్ నిర్వహించనుంది. మైదానం పక్కనే వాహనాల పార్కింగ్‌కు సుమారు 300 ఎకరాల స్థలం అందుబాటులో ఉంది. రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో పాలనసాగిస్తున్నారు. ఎన్నికలకు ముందు ప్రజలకు ఇచ్చిన గ్యారంటీల్లో భాగంగా ఇప్పటికే కొన్ని పథకాలను కాంగ్రెస్ అమలు చేస్తోంది. అన్ని వర్గాలకు సంక్షేమం అందజేస్తూ ముందుకు సాగుతున్నట్లు చెబుతోంది ప్రభుత్వం. ఈ నేపథ్యంలో జనజాతర సభకు ఆదిలాబాద్ మొదలు ఆలంపూర్ వరకు, జహీరాబాద్ నుంచి భద్రాచలం వరకు అన్నిగ్రామాలు, పట్టణాలు, నగరాల నుంచి ప్రజలు పెద్ద ఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు పార్టీ నేతలు. ఈ నేపథ్యంలోనే ముఖ్యమంత్రి, పీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి ఇప్పటికే తుక్కుగూడ జన జాతర సభ ప్రాంగణాన్నిసందర్శించి సభ ఏర్పాట్లను పర్యవేక్షించారు.

**తుక్కుగూడనే ఎందుకు?**

శాసనసభ ఎన్నికలకు తుక్కుగూడ నుంచే ఏ.రేవంత్ రెడ్డి నేతృత్వంలోని తెలంగాణ కాంగ్రెస్ కమిటీ సమరశంఖం పూరించింది. తెలంగాణ విలీన దినోత్సవాన్ని పురస్కరించుకొని సెప్టెంబరు 17న తుక్కుగూడలో విజయభేరి పేరిట భారీ బహిరంగ సభ నిర్వహించింది. విజయభేరి వేదిక మీద నుంచే సోనియగాంధీ ఆరు గ్యారెంటీలను ప్రకటించారు. ఆమె ప్రకటించిన ఆరు గ్యారెంటీలు తెలంగాణ ప్రజల విశ్వాసాన్ని చూరగొనడంతో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ శాసనసభ ఎన్నికల్లో ఘనవిజయం సాధించింది. రాష్ట్రంలో ఏ.రేవంత్‌రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం కొలువుదీరిందని సెంటిమెంట్ గా భావిస్తున్నారు. ఈ నేపథ్యంలో తమకు కలిసివచ్చిన తుక్కుగూడ నుంచే లోక్‌సభ ఎన్నికలకు సమరశంఖం పూరించాలని కాంగ్రెస్ అధిష్టానం నిర్ణయించినట్లు సమాచారం.

# ఐదేళ్లలో 200 మంది మావోయిస్టులు మృతి

### -1700 మందికిపైగా అరెస్టు
### -140 మంది దాకా భద్రతా సిబ్బంది మృతి



**టీ మీడియా, ఏప్రిల్ 3, ఇంటర్నెట్‌డెస్క్ :** గడచిన ఐదేళ్ల కాలంలో దేశవ్యాప్తంగా వందలాది మంది మావోయిస్టులు మృతి చెందారు. 2019 నుంచి 2024 ఏప్రిల్ 2 వరకు 248 మంది మావోయిస్టులు మృతి చెందినట్లు తాజా లెక్కలు చెబుతున్నాయి. సంవత్సరాల వారీగా చూసుకుంటే.. మావోయిస్టులతో జరిగిన ఎన్‌కౌంటర్‌లను పరిశీలిస్తే.. 2019లో (107), 2020లో (109), 2021లో (82), 2022లో (69), 2023లో (69), 2024 (ఏప్రిల్ 2 వరకు) 28 సార్లు ఎన్‌కౌంటర్స్ జరిగాయి.

**వందలాది మంది మృతి**

గత ఐదేళ్లలో సుమారుగా 240 మందికి పైగా మావోయిస్టులు చనిపోయారు. ఇక సంవత్సరాల వారీగా చూసుకుంటే.. 2019లో (65), 2020లో (40), 2021లో (51), 2022లో (30), 2023లో (20), 2024 ఏప్రిల్ 2 వరకు (42) మంది మృతి చెందారు. 2019వ సంవత్సరంలో 65 మంది మృతి చెందితే.. 2024లో కేవలం నాలుగు నెలల వ్యవధిలోనే 42 మంది మావోయిస్టులు మృతి చెందడం గమనార్హం.

**అరెస్టులు**

గత ఐదేళ్లలో సుమారుగా 1700 మందికిపైగా మావోయిస్టుల్ని అరెస్టు చేశారు. 2019లో (499), 2020లో (438), 2021లో (494), 2022లో (291), 2023లో (428), 2024 (ఏప్రిల్ 2 వరకు) 167 మంది అరెస్టయ్యారు. ఇక మావోయిస్టులకు భద్రతా సిబ్బంది జరిగిన ఎదురు కాల్పుల్లో సుమారు 140 మంది దాకా భద్రతా సిబ్బంది మృతి చెందారు. 2019లో (21), 2020లో (36), 2021లో (46), 2022లో (10), 2023లో (25), 2024 (ఏప్రిల్ 2 వరకు ) 6 గురు భద్రతా సిబ్బంది మృతి చెందారు.

మావోయిస్టులకు, భద్రతా సిబ్బంది మధ్య జరిగిన కాల్పుల వల్ల గత ఐదేళ్లలో సుమారుగా 200 మందికి పైగా పౌరులు చనిపోయారు. 2019లో (46), 2020లో (47), 2021లో (33), 2022లో (36), 2023లో (41), 2024 (ఏప్రిల్ 2 వరకు ) 17 మంది పౌరులు మృతి చెందారు.

# అబద్ధపు హామీల కాంగ్రెస్ ను ఓడించాలి

- కాంగ్రెస్ పాలనలో కరువు, విద్యుత్ సమస్యలు
- డా.ఆర్.ఎస్. ప్రవీణ్ కుమార్



**టీ మీడియా, ఏప్రిల్ 3, వనపర్తి బ్యూరో :** రాబోయే పార్లమెంటు ఎన్నికలు వంద రోజుల అబద్దాల కాంగ్రెస్ ప్రభుత్వం, పదేళ్ల నిజమైన పాలన అందించిన భారాస ల మధ్య జరిగే ఎన్నికలని, ఈ ఎన్నికల్లో భారాస విజయం ఖాయమని నాగర్ కర్నూలు పార్లమెంట్ భారాస అభ్యర్థి డా.ఆర్.ఎస్. ప్రవీణ్ కుమార్ ధీమా వ్యక్తం చేశారు. లోక్ సభ ఎన్నికల ప్రచారంలో భాగంగా బుధవారం వనపర్తి జిల్లా కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పార్టీ పార్లమెంట్ ఎన్నికల సన్నాహక సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు.

అసెంబ్లీ ఎన్నికల్లో అబద్ధపు హామీలు ఇచ్చిన కాంగ్రెస్ ను నమ్మి ఓట్లేసిన ప్రజలు వంద రోజుల్లోనే మోస పోయారన్నారు. గత పదేళ్లు తెలంగాణ రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసిన మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వాన్ని ప్రజలు ఇప్పుడు కోరుకుంటున్నారని తెలిపారు. రైతులు కష్టాల్లో ఉంటే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పట్టించుకోవడంలేదని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని అన్నారు.

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతిపక్ష పార్టీ నేతలను బెదిరించి కాంగ్రెస్ లో చేర్చుకుంటున్నారని మండిపడ్డారు. ఇచ్చిన హామీలపై భారాస నేతలు ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తే అక్రమ కేసులు పెడుతూ భయభ్రాంతులకు గురిచే చేస్తున్నారని ఆరోపించారు. రాష్ట్రంలో కరెంట్ కోతలు ఉన్నాయన్న ఆయన సాగునీరు అందక పంటలు ఎండిపోయి రైతులు చావు అంచుల్లోకి వెళు న్నారని అవేదన చెందారు.

గతంలో ఎంపీ,ఎమ్మెల్యేగా పనిచేసిన మల్లు రవి ఈ ప్రాంతానికి చేసిన అభివృద్ధి ఏమిటో చూపించాలని డిమాండ్ చేశారు.భారాస ఎంపీగా గెలిచి పార్టీ మారిన రాములు ఐదేళ్లలో పార్లమెంటులో అడిగిన ప్రశ్నలు కేవలం ఆరు మాత్రమేనన్నారు. ఆయన కుమారుడిని బిజెపి ఎంపీగా గెలిపిస్తే 600 ప్రశ్నలు అడుగగలడానని ఎద్దేవా చేశారు. అధికార పార్టీ నేతలు భారాస నాయకులను ఎన్ని ప్రలోభాలు పెట్టినా, బెదిరింపులకు పాల్పడినా రానున్న లోక్ సభ ఎన్నికల్లో కలిసికట్టుగా పనిచేసి పార్టీని అత్యధిక మెజార్టీతో గెలిపించాలన్నారు. సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి మాజీ మంత్రి మాట్లాడుతూ.. బీఆర్ఎస్ నేతలను భయభ్రాంతులకు గురి చేసి, కాంగ్రెస్ లో చేర్చుకుంటూ భారాసను ఖాళీ చేస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అనడమంటే తెలంగాణ ఉద్యమ కారులను అవమానించడమేనన్నారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్, బీఆర్ఎస్ మధ్య కేవలం రెండు శాతం ఓట్లేనని తెలిపిన ఆయన కాంగ్రెస్ నాయకులు అధికారం రాగానే ఎగిరెగిరి పడుతున్నారని విమర్శించారు. ప్రజలు ఇచ్చిన తీర్పును శిరసావహించి, ప్రతిపక్ష హోదాలో ప్రజా సమస్యలపై ప్రభుత్వాన్ని నిలదీస్తామన్నారు. రైతులకు రూ.2 లక్షల రుణమాఫీ చేస్తామని హామీ ఇచ్చిన ప్రకటించినా ఇంతవరకు అమలు కాలేదన్నారు. రావుల చంద్రశేఖర్ రెడ్డి మాజీ ఎంపీ మాట్లాడుతూ.. కాంగ్రెస్ నాయకులు అధికారం అందతో బీఆర్ఎస్ కార్యకర్తలపై దాడులకు పాల్పడుతున్నారని ఆరోపించారు. బెదిరింపులకు కార్యకర్తలు ఎవరు భయపడాల్సిన అవసరం లేదన్న ఆయన కార్యకర్తలపై పోలీసులు పెట్టే అక్రమ కేసులపై అవసరమైతే నల్ల కోట్లు తొడుక్కొని కోర్టుల్లో వాదించేందుకు తాను, మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి సిద్ధంగా ఉన్నామని కార్యకర్తలకు భరోసా ఇచ్చారు. డా.ఆర్.ఎస్. ప్రవీణ్ కుమార్ సంక్షేమ గురుకులాల కార్యదర్శిగా గత ప్రభుత్వ హయాంలో ఎంతో మంది పేద పిల్లలను కార్పోరేట్ స్థాయిలో సంక్షేమ గురుకులాల్లో అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలతో విద్యను అందించేలా కృషి చేశారని తెలిపారు. బీజేపీ, కాంగ్రెస్ లను చిత్తుగా ఓడించి నాగర్ కర్నూల్ లో లో భారాస అభ్యర్థిని భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు.ఈ సన్నాహక సమావేశంలో రాష్ట్ర గిడ్డంగుల మాజీ చైర్మన్ రజిని సాయి చంద్, పార్టీ జిల్లా అధ్యక్షులు గట్టు యాదవ్, నాయకులు అభిలాశ్ రావు, మార్కెట్ కమిటీ చైర్మన్ లక్ష్మారెడ్డి ,మాజీ జెడ్పిటిసి భీముడు పలువురు జడ్పీటీసీ, ఎంపీటీసీలు, మున్సిపల్ కౌన్సిలర్లు పాల్గొన్నారు.

## ఈవీఎంలు, వీవీ ప్యాట్ల మొదటి దశ ర్యాండమైజేషన్ ప్రక్రియ విజయవంతం

- జిల్లా ఎన్నికల అధికారి తేజస్ నందలాల్ పవార్



**టీ మీడియా, ఏప్రిల్ 3, వనపర్తి బ్యూరో :** పార్లమెంటు ఎన్నికల నిర్వహణకు ఈవీఎంలు, వీ వీ ప్యాట్ల మొదటి దశ ర్యాండమైజేషన్ ప్రక్రియ విజయవంతంగా పూర్తి చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి తేజస్ నందలాల్ పవార్ తెలిపారు. బుధవారం కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్లో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) ఎం నగేష్, రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో జిల్లాలోని 296 పోలింగ్ స్టేషన్లు, 11 ఆగ్జిలరి పోలింగ్ కేంద్రాలకు అవసరమైన ఈవీఎంలు, వీవీ ప్యాట్ల ను మొదటి దశ ర్యాండమైజేషన్ ప్రక్రియ నిర్వహించి ఎంచుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి మాట్లాడుతూ మానవ ప్రమేయం లేకుండా పారదర్శకంగా, స్వేచ్ఛగా మరియు నిష్పక్షపాతంగా ఎన్నికలను నిర్వహించేందుకు కంప్యూటర్ ద్వారా ర్యాండమైజేషన్ చేసి ఎన్నికల కమిషన్ నిబంధనల మేరకు కంట్రోల్ యూనిట్లు 125 శాతం, బ్యాలెట్ యూనిట్లు 125 శాతం వివిప్యాట్ లు మాత్రం 140 శాతం తీసుకోవడం జరిగిందని తెలిపారు. దీనిప్రకారం ప్రస్తుతం ఈ.వి.యం గోదాం లో నుండి 383 బ్యాలెట్ యూనిట్లు, 383 కంట్రోల్ యూనిట్లు 429 వివిప్యాట్ లను ఎంచుకొని పార్లమెంట్ ఎన్నికలకు ఎ.ఆర్.ఒ అయిన యం. నగేష్ అదనపు కలెక్టర్ రెవెన్యూ కు అప్పగిస్తున్నట్లు తెలిపారు. మొదటి ర్యాండమైజేషన్ తర్వాత ఎంచుకున్న ఈవీఎంల జాబితా రాజకీయ పార్టీలకు అందజేసారు. మొదటి ర్యాండమైజేషన్ ప్రక్రియ పూర్తి కావడంతో పార్లమెంట్ ఎన్నికల నిర్వహణ ప్రక్రియ జిల్లాలో ప్రారంభమైనట్లు కలెక్టర్ రాజకీయ పార్టీల ప్రతినిధులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) ఎం నగేష్, ఎలక్షన్ సెక్షన్ సూపరింటెండెంట్ రమేష్ రెడ్డి, కిషన్ నాయక్, రాజకీయ పార్టీల ప్రతినిధులు బిఆర్ఎస్ నుండి సయ్యద్ జమీల్, కాంగ్రెస్ నుండి వేనాచారీ, టి.డి.పి కే. శంకర్, సి.పి యం నుండి యం. పరమేశ్వరా చారి, బి.జే.పి. నుండి డి. ప్రవీణ్, యం. ఐ.యం నుండి యం.ఎ రహీమ్, సి.పి.ఐ (యం. ఎల్,) డి. గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## దళిత బహుజనుడికి సన్మానం



**టీ మీడియా, ఏప్రిల్ 3, వనపర్తి బ్యూరో :** నాగర్ కర్నూల్ పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా వనపర్తి నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ విస్తృత స్థాయి సమావేశానికి హాజరైన దళిత బహుజనుడు టిఆర్ఎస్ పార్టీ నాగర్ కర్నూల్ పార్లమెంట్ అభ్యర్థి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ని టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పలుస రమేష్ గౌడ్ %ు% టిఆర్ఎస్ పార్టీ పట్టణ ప్రధాన కార్యదర్శి గంధం పరంజ్యోతి లు మర్యాద పూర్వకంగా సన్మానం చేస్తూ , తెలంగాణ రాష్ట్ర టిఆర్ఎస్ పార్టీ నాయకులు, మాజీ మంత్రివర్యులు సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ఆలోచన విధానంతో ముందుకు సాగుతూ 33 వార్డులలో టిఆర్ఎస్ పార్టీ కార్యవర్గాన్ని సమాయత్తం చేస్తూ పార్టీని ప్రజల్లోకి తీసుకుపోతూ గడిచిన పది సంవత్సరాలలో టిఆర్ఎస్ ప్రభుత్వం కెసిఆర్ నాయకత్వంలో సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి చేసిన అభివృద్ధి పనులను, కడప కడపకు తీసుకొని పోయి నాగర్ కర్నూల్ పార్లమెంటు అభ్యర్థి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ని గెలిపిస్తామని, మాయ మాటలు చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వాన్ని, మతతత్వ బిజెపి పార్టీని చిత్తుగా ఓడిస్తామని, పేద ప్రజల పిల్లల భవిష్యత్తు కొరకు పార్లమెంట్ లో మాట్లాడే ప్రవీణ్ కుమార్ ని గెలిపిస్తామని సన్మానం చేశారు.

## బిఆర్ఎస్ పార్టీ విస్తృత స్థాయి సమావేశానికి హాజరైన ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్



**టీ మీడియా, ఏప్రిల్ 3, వనపర్తి బ్యూరో :** నాగర్ కర్నూల్ పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా వనపర్తి నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ విస్తృత స్థాయి సమావేశానికి హాజరైన దళిత బహుజనుడు టిఆర్ఎస్ పార్టీ నాగర్ కర్నూల్ పార్లమెంట్ అభ్యర్థి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో బహుజన్ సమాజ్ పార్టీ నుండి వనపర్తి జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ గడ్డం మహేష్, అసెంబ్లీ అధ్యక్షుడు గంధం వంశీ, వనపర్తి టౌన్ అధ్యక్షుడు కేశపాక గౌతమ్, పెబ్బేరు మండల కోశాధికారి గంధం రామచందర్, పెబ్బేరు మండల సోషల్ మీడియా ఇంచార్జ్ గుడిసె వేణు, గుడిసె గట్టు, ఎస్ బాలకృష్ణ, కార్తీక్, కుమార్, నరసింహ బీఆర్ఎస్ లో చేరారు.

## గెలుపుకు కలిసికట్టుగా పనిచేయాలి

- వంశీచంద్ రెడ్డి కి అత్యధిక మెజార్టీ ఇవ్వాలి



**టీ మీడియా, ఏప్రిల్ 3, వనపర్తి బ్యూరో :** మక్తల్ ఎమ్మెల్యే నివాసంలో జరిగిన మహబూబ్ నగర్ పార్లమెంటు ఎన్నికల్లో భాగంగా మక్తల్ నియోజకవర్గ స్థాయి సమీక్ష సమావేశంలో పాల్గొన్న మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. నియోజకవర్గంలోని ప్రతీ ఒక్క కాంగ్రెస్ కార్యకర్త కలిసికట్టుగా పనిచేసి అన్ని వర్గాల వారిని కలుపుకుపోయి మక్తల్ నియోజకవర్గం నుండి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వంశీ చంద్ రెడ్డికి అత్యధిక మెజార్టీ ఇవ్వాలి అని అన్నారు.ఇట్టి కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మన్వి రామారావు, బి.నర్సింలు, ఫౌండర్ బాలకృష్ణ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ గీతా సెల్ రాష్ట్ర అధ్యక్షులు నాగరాజ్ గౌడ్, డీసీసీ అధ్యక్షులు ప్రశాంత్ కుమార్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు కే. సిద్దార్థ రెడ్డి, విష్ణు వర్ధన్ రెడ్డి, పోలీస్ పటేల్ చంద్రశేఖర్ రెడ్డి, బంగ్లా లక్ష్మీకాంత్ రెడ్డి, మాజీ జెడ్పీటీసీలు సూర్యప్రకాష్ రెడ్డి, లక్ష్మారెడ్డి, రవికుమార్ యాదవ్, గోపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బిఎస్పి నుంచి బీఆర్ఎస్ లో చేరిక



**టీ మీడియా, ఏప్రిల్ 3, వనపర్తి బ్యూరో :** నాగర్ కర్నూల్ పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా వనపర్తి నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ విస్తృత స్థాయి సమావేశానికి హాజరైన దళిత బహుజనుడు టిఆర్ఎస్ పార్టీ నాగర్ కర్నూల్ పార్లమెంట్ అభ్యర్థి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో బహుజన్ సమాజ్ పార్టీ నుండి వనపర్తి జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ గడ్డం మహేష్, అసెంబ్లీ అధ్యక్షుడు గంధం వంశీ, వనపర్తి టౌన్ అధ్యక్షుడు కేశపాక గౌతమ్, పెబ్బేరు మండల కోశాధికారి గంధం రామచందర్, పెబ్బేరు మండల సోషల్ మీడియా ఇంచార్జ్ గుడిసె వేణు, గుడిసె గట్టు, ఎస్ బాలకృష్ణ, కార్తీక్, కుమార్, నరసింహ బీఆర్ఎస్ లో చేరారు.

## జైలు నుంచి ఆప్ నేత విడుదల..



**టీ మీడియా, ఏప్రిల్ 3,ఢిల్లీ** మద్యం కుంభకోణ కేసులో అరెస్టై తీహార్ జైలులో శిక్ష అనుభవిస్తున్న సంజయ్ సింగ్ జైలు నుంచి బయటకు రానున్నారు. రూ.2 లక్షల వ్యక్తిగత పూచీకత్తుపై సంజయ్ సింగ్కు రూస్ అవెన్యూ కోర్టు షరతులతో కూడిన బెయిల్ మంజూరు చేసింది. రూ.2 లక్షల బెయిల్ బాండ్ను సంజయ్ సింగ్ భార్య అనితా సింగ్ కోర్టుకు సమర్పించారు. సంజయ్ సింగ్ ఢిల్లీ-ఎన్సీఆర్ దాటి బయటకు వెళ్లకూడదని బెయిల్ లో షరతు విధించారు. పాస్పోర్ట్ను పోలీసులకు సమర్పించాలని, అందుబాటులో ఉండి విచారణకు సహకరించాలని బెయిల్ లో సుప్రీంకోర్టు ఆదేశించింది. సాక్ష్యాలను తారుమారు చేస్తే సహించేది లేదని హెచ్చరించింది.

## సమస్యల పట్ల అవగాహన ఉన్న ప్రవీణ్ కుమార్ను గెలిపించాలి

- మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి



**టీ మీడియా, ఏప్రిల్ 3, వనపర్తి బ్యూరో :** సమస్యలపైన, సమాజం పట్ల పట్టు ఉన్న వ్యక్తి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ను గెలిపించాలని మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి అన్నారు. బుధవారం నాగర్ కర్నూల్ పార్లమెంట్ బీఆర్ఎస్ అభ్యర్థి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ను కాంక్షిస్తూ వనపర్తిలో బుధవారం నిర్వహించిన బీఆర్ఎస్ కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశంలో పాల్గొని ఆయన మాట్లాడారు. ఐపీఎస్ అధికారిగా ప్రవీణ్ కుమార్ ప్రజల కోరిక మేరకు పనిచేసి శభాష్ అనిపించుకున్నారు. బీఆర్ఎస్ విజయమే లక్ష్యంగా నాయకులు, కార్యకర్తలు శ్రమించాలన్నారు. రైతులకు ఇచ్చిన ఏ ఒక్క హామీని కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేర్చలేదని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ ఆచరణ సాధ్యం కానీ హామీలే ఇచ్చింది. నాలుగు నెలల్లోనే కాంగ్రెస్ ప్రభుత్వ పాలన బండారం బయటపడుతుందన్నారు. కేవలం 100 రోజుల్లోనే కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల్లో అభాసు పాలయిందన్నారు. హామీల అమలు చేయలేక ఎన్నికల కోడ్ అంటూ మంత్రులు తప్పించుకుంటున్నారని ఎద్దేవా చేశారు. రెండు జాతీయ పార్టీలు ఉద్యమ నేత కేసీఆర్ పై దండెత్తుతున్నాయి. కేంద్రంలో అధికారం పేరు చెప్పి ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను కాంగ్రెస్ తప్పించుకునే ప్రయత్నం చేస్తున్నదని ఆరోపించారు. కార్యకర్తలు ధైర్యంగా ఉండండి, భవిష్యత్ మనదేనని భరోసానిచ్చారు. పదేళ్లలో బీజేపీ పాలనలో రాష్ట్రానికి చేసింది శూన్యమన్నారు. కాంగ్రెస్కు ఓటు వేస్తే మోసపోతాం. రూ.2 లక్షల రూపాయల రుణమాఫీ, రూ.4,000 పెన్షన్, తులం బంగారం ఇవ్వకపోయినా ప్రజలు అంగీకరించారు అంటారు. కాబట్టి, కాంగ్రెస్ పార్టీని ఓడగొట్టాలి. దీనిపైన ప్రతి గ్రామంలో చర్చ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ అభ్యర్థి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్, మాజీ ఎంపీ రావుల చంద్రశేఖరరెడ్డి పాల్గొన్నారు.

## మోడీ భారతదేశానికి ఒక వరం



**టీ మీడియా, ఏప్రిల్ 3, వనపర్తి బ్యూరో :** వనపర్తి జిల్లా పార్టీ కార్యాలయంలో వనపర్తి పట్టణ అధ్యక్షుడు బచ్చురాము ఆధ్వర్యంలో బుధవారం కేంద్ర ప్రభుత్వం నుండి లబ్ధి పొందిన లాభార్థ్ సంపర్క్ అభియాన్ కార్యక్రమంలో వనపర్తి బిజెపి జిల్లా అధ్యక్షుడు డి నారాయణ ముఖ్య అతిథిగా పాల్గొని వనపర్తి 64 వార్డులో బూతు అధ్యక్షుల ముఖ్య నాయకుల సమావేశంలో వనపర్తి టౌన్ లో దాదాపు 7 వేలమంది అసెంబ్లీ 9 మండలాల పరిధిలో వేలలోమంది లబ్ధి పొందినారు అని తెలియజేశారు. దీనిలో ఆయుష్మాన్ భారత్, ఉజ్వల సిలిండర్, ఇల్లు కట్టుకునేవారు ఆవాస్ యాజన కింద 3 లక్షల రూపాయలు ఇల్లు కట్టుకునే వారికి ఫ్రీగా రుణము పొందినారు. కిసాన్ నిధికి సంబంధించి సంవత్సరానికి పాస్బుక్ ఉన్నవారికి 6000 రూపాయలు వారి ఖాతాలో జమ చేయడం జరిగింది. మహిళా సంఘాలకు కేంద్ర ప్రభుత్వమే రుణాలు ఇచ్చింది భారత దేశ నరేంద్ర మోడీ చేయడం జరిగింది. కేంద్ర ప్రభుత్వం ఇచ్చే పెన్షన్లు కూడా వేల మంది లబ్ధి పొందినారు. ఈనాటి వరకు పింఛన్లు ఇవ్వడం కేంద్ర ప్రభుత్వంమే ఇస్తుంది అన్ని రాష్ట్రాల్లో ఇప్పటి వరకు పీఎం విశ్వకర్మ కింద లక్ష రూపాయల నరేంద్ర మోడీ ఇచ్చినారు. తెలంగాణ రాష్ట్రంలో లక్ష నుండి 3 లక్షల రూపాయలు18 కులాల కుల వృత్తులు వారికి తెలంగాణ రాష్ట్రంలో దాదాపు లక్షల మంది పీఎం విశ్వకర్మ క్రింద అప్లై చేసి ఉన్నారు నరేంద్ర మోడీ ఎన్నో ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజల్లోకి దాదాపు అనేకమైన చాలా పథకాలు ఉన్నాయి. భారత దేశంలో ప్రజలనుకాపాడడానికి మహిళలన కాపాడడానికి నరేంద్ర మోడీకి ఓటు వేయాలని నాగర్ కర్నూల్ పార్లమెంటు అభ్యర్థి భరత్ను గెలిపించాలని కోరారు. భారతదేశంలో పాకిస్తాన్ టెర్రరిస్టులు భారతదేశంలో చొరబడి చిచ్చు పెట్టడానికి కొన్ని విద్రోహ శక్తులు చొరబడుతున్నాయి. భారతదేశాన్ని కాపాడడానికి నరేంద్ర మోడీ మిల్ట్రీని పటిష్టంగా మన యొక్క యుద్ధ విమానాలను అదేవిధంగా సైనికులను కు పటిష్టంగా తయారు చేసినారు. భారతదేశాన్ని కాపాడుతున్నాడు పాకిస్తాన్ టెర్రరిస్టులను పై చర్యలు తీసుకుంటున్నారు. ఈరోజు భారతదేశంలో ప్రజలు ప్రశాంతంగా జీవిస్తున్నారు అంటే నరేంద్ర మోడీ భారతదేశానికి ఒక వరంలా గుజరాత్ లో పుట్టి దేశాన్ని నడిపిస్తున్నాడు అని జిల్లా అధ్యక్షులు తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో వనపర్తి పట్టణ ఇన్చార్జ్ రాష్ట్ర ఓబిసి అధికార ప్రతినిధి బి శ్రీశైలం, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అయ్యగారి ప్రభాకర్ రెడ్డి, బిజెపి ఉపాధ్యక్షులు బండార కుమారస్వామి, పార్లమెంటు కో- కన్వీనర్ శ్రీనివాస్ గౌడ్, 64 బూతులలో కెళ్ళి వచ్చిన కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## వేసవిలో పిల్లలను అప్రమత్తంగా ఉంచాలి



**టీ మీడియా, ఏప్రిల్ 3, వనపర్తి బ్యూరో :** ఆత్మకూరు మున్సిపల్ కేంద్రంలో సీఐ శివకుమార్, ఎస్సై నరేందర్ ఆదేశానుసారం వేసవికాలం దృశ్య తల్లిదండ్రులకు పిల్లలపై అవగాహన నిర్వహిస్తున్న పోలీస్ సిబ్బంది ఆత్మకూరు బస్టాండ్ లో సెలవులను దృష్టిలో ఉంచుకొని తల్లిదండ్రులకు అవేర్నెస్ కార్యక్రమం నిర్వహించిన పోలీస్ సిబ్బంది.

ఈ జాగ్రత్తలు తప్పనిసరి:

1. పిల్లల్ని కాల్వలకు బావులకు ఈతకు పంపించరాదు.
2. స్నేహితులతో దూరప్రయాణాలు వంటివి చేయనివ్వరాదు.
3. పిల్లలకు బైకులు ఇవ్వద్దు
4. పిల్లలని ఎక్కువగా ఎండలో తొరగనివ్వరాదు.
5. వీలైనంతవరకు ఇండోర్ గేమ్స్ ఆడే ప్రయత్నం చేయించాలి.
6. మొబైల్ ఫోన్స్ చేతికి ఇవ్వరాదు.
7. సామాజిక మద్య మాల ద్వారా పిల్లలపై చెడు ప్రభావం పడే అవకాశం ఉన్నది.
8. తెలియని స్నేహితుల ఇంటికి పంపించరాదు
9. బయటకు వెళ్లేటప్పుడు తప్పనిసరిగా వాటర్ బాటిల్ మరియు గొడుగు తీసుకెళ్లాలి.
10. పిల్లల చేతుల సెల్ఫోన్ ఉంటే ఆన్లైన్ గేమ్స్ ఆడే ప్రయత్నం చేస్తారు పిల్లలపై జాగ్రత్తగా వహించాలి.
11. సెల్ ఫోన్ లోకి వచ్చే ఓటిపిలను ఎవరికి చెప్పరాదు.
12. ఎవరైనా ఫోన్ చేస్తే ఓటిపిని అడిగితే నేరుగా సంబంధిత బ్యాంక్ అధికారికి లేదా పోలీస్ అధికారికి సమాచారం అందించాలి.
13. సెల్ ఫోన్ లో ఓటిపిలు చెప్పడం వల్ల సైబర్ నేరగాళ్లు తమ అకౌంట్ లో ఉన్న డబ్బును మీకు తెలియకుండా దోచేస్తారు.
14. కాబట్టి వీలైనంతవరకు పిల్లల చేతిలో ఫోన్ ఇవ్వటం వంటిది ప్రయత్నం చేయకండి అన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది హెడ్ కానిస్టేబుల్ బాలేశ్వర్ రెడ్డి, కానిస్టేబుల్స్ భీమన్న, బాలరాజు, లేడీస్ సిబ్బంది రాణి తదితరులు పాల్గొన్నారు.

## పంటలు ఎండ గొట్టిన పాపం బీఆర్ఎస్ దే



**టీ మీడియా, ఏప్రిల్ 3, వనపర్తి బ్యూరో :** రిజర్వాయర్ల నీళ్లను వృధా చేసిన బీఆర్ఎస్ కు నీళ్ల గురించి మాట్లాడే హక్కు లేదు. ఎంపీ ఎన్నికల్లో డాక్టర్ మల్లు రవిని గెలిపించేందుకు ప్రతి ఒక్కరం పాటుపడదాం.రాహుల్ గాంధీని ప్రధానమంత్రి చేయడమే ఎజెండాగా పనిచేద్దాం. నాగర్ కర్నూల్ పార్లమెంట్ నియోజకవర్గ ముఖ్య కార్యకర్తల సన్నాహక సమావేశంలో వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి అన్నారు.నేడు పంటలు ఎండి రైతులు పడుతున్న గోసకు బీఆర్ఎస్ పార్టీ నే ప్రధాన కారణం అని వనపర్తి ఎమ్మెల్యే మేఘారెడ్డి పేర్కొన్నారు. నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోనీ ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్లో బుధవారం ఏర్పాటు చేసిన నాగర్ కర్నూల్ పార్లమెంటు నియోజకవర్గ ముఖ్య కార్యకర్తల సన్నాక సమావేశం ఆయన పాల్గొని మాట్లాడారు.మొన్న జరిగిన ఎమ్మెల్యే ఎన్నికల సమయంలో బీఆర్ఎస్ పార్టీ ప్రజల నుండి ఓట్లు దండుకోవడానికి నానా రకాల ప్రలోభాలకు గురిచేసిందని ఈ క్రమంలోనే రైతులకు అవసరం లేకున్నా రిజర్వాయర్లలోని నీటిని అనవసరంగా ది గువకు వదిలి వృధా చేశారని వారు చేసిన పాపం వల్లనే నేడు పంటలకు నీరందక పంటలు ఎండిపోయి రైతులు అల్లాడిపోతున్నారని ఆయన పేర్కొన్నారు. ముందు చూపు లేని ఆలోచనలతో నీటిని వృధా చేసి నేడు ప్రజల ముందు నీతులు వల్లిస్తున్నా బీఆర్ఎస్ పార్టీ నాయకులకు మాట్లాడే హక్కు లేదని ఆయన విమర్శించారు.తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉందని కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన పథకాల అమలుతో ప్రజలకు పూర్తిస్థాయిలో మేలు జరుగుతుంది ఆయన పేర్కొన్నారు.40 రోజులు మనందరం నిర్విరామంగా కష్టపడి మన నాగర్ కర్నూల్ పార్లమెంట్ అభ్యర్థి అయిన డాక్టర్ మల్లు రవి ని ఎంపీగా గెలిపిస్తే ఢిల్లీ స్థాయిలోనూ మనం అధికారంలో ఉంటామని దాంతో అన్ని రకాల అభివృద్ధి చేసుకోవచ్చని ఆయన పేర్కొన్నారు.మల్లు రవి నీ గెలిపించి రాహుల్ గాంధీనీ ప్రధాన మంత్రినీ చేయడమే ఎజెండాగా పెట్టుకుని ప్రతి ఒక్కరు పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రి జూపల్లి కృష్ణారావు, మాజీ మంత్రి చిత్తరంజన్, తెలంగాణ రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు శివసేన రెడ్డి, ఎమ్మెల్సీ దామోదర్ రెడ్డి, ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి, ఎంపీ అభ్యర్థి మల్లు రవి, గద్వాల జడ్పీ చైర్మన్ సరితమ్మ, జిల్లా, రాష్ట్ర స్థాయి నాయకులు, కాంగ్రెస్ పెద్దలు ముఖ్య నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఏసీబీకి దొరికిన డిప్యూటీ డైరెక్టర్



**టీ మీడియా, ఏప్రిల్ 3,హైదరాబాద్ :** బిల్డింగ్ పర్మిషన్ కోసం రూ. 50 వేలు లంచం తీసుకుం టూ బుధవారం ఏసీబీ అధికారులకు అడ్డంగా దొరికిపోయాడు టౌన్ ప్లానింగ్ డిప్యూటీ డైరెక్టర్. మాసబ్ ట్యాంక్ లో టౌన్ ప్లానింగ్ ఆఫీసులో టౌన్ ప్లానింగ్ డిప్యూటీ డైరెక్టర్ జగన్మోహన్ ను జితేందర్ రెడ్డి అనే వ్యక్తి బిల్డింగ్ పర్మిషన్ కోసం కలిశాడు.అయితే అందుకు రూ.75 వేల లంచం అడిగాడు జగ న్మోహన్. అంత ఇచ్చుకోలే నని జితేందర్ చెప్పడంతో రూ. 50 వేలు డిమాండ్ చేశాడు జగన్మోహన్. దీంతో నేరుగా జితేందర్ ఏసీబీ అధికారులను ఆశ్రయిం చాడు. దీంతో పక్కా ప్లాన్ ప్రకారం జితేందర్ రెడ్డిని లంచం తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు బుధవారం రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు. అనంత రం అరెస్ట్ చేసి నాంపల్లి ఏసీబీ కోర్టులో ప్రవేశపెట్ట నున్నారు.

## బిజెపి పార్టీ పట్టణ కమిటీల ఎన్నిక

- వివిధ మోర్చాల కమిటీ నియామకం



**టీ మీడియా, ఏప్రిల్ 3, రామకృష్ణాపూర్ :** క్యాతనపల్లి మున్సిపాలిటీ రామకృష్ణాపూర్ లోని భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు ఎర్రబెల్లి రఘునాథ్ ఆదేశాల మేరకు ఆర్కెపి పట్టణ అధ్యక్షులు వేముల అశోక్ ఆధ్వర్యంలో బుధవారం పట్టణ కమిటీ,వివిధ మోర్చాల కమిటీలను నియమించడం జరిగింది.బిజెపి పట్టణ ప్రధాన కార్యదర్శులు కట్ట ఈశ్వర చారి,మాసు సత్యనారాయణ, బిజెపి పట్టణ ఉపాధ్యక్షులుగా వైద్య శ్రీనివాస్,ముద్దసాని శ్రీనివాస్, వీరమల్ల రాజయ్య,బిజెపి పట్టణ కార్యదర్శులుగా జీడి ప్రభాకర్,పాకాల ప్రభాకర్ లను నియమించడం జరిగింది. బీజేవైఎం పట్టణ అధ్యక్షులుగా కున్సోత్ సంతోష్ రామ్ ను,బిజెపి పట్టణ ఎస్సీ మోర్చా అధ్యక్షులుగా బంగారు ప్రసాద్ ను,బిజెపి మహిళా మోర్చా పట్టణ అధ్యక్షురాలుగా పాకాల శ్రీలతను,బిజెపి కిషన్ మోర్చా పట్టణ అధ్యక్షులు గా గజ్జల వెంకన్న లను నియమించడం జరిగిందని పట్టణ అధ్యక్షులు తెలిపారు.ఈ సందర్భంగా బిజెపి పట్టణ కమిటీ నాయకులు వివిధ మోర్చాల అధ్యక్షులు మాట్లాడుతూ ఎల్లవేళలా భారతీయ జనతా పార్టీకి సాయ శక్తుల తమ టైంను వెర్చించి భారతీయ జనతా పార్టీ కోసం కష్టపడతామని వారు చెప్పారు. ఈ కార్యక్రమంలో బిజెపి కేంద్ర ఫిలిం బోర్డ్ సభ్యులు ఆర్మాల పోషం, సీనియర్ నాయకులు బంగారు వేణుగోపాల్ ,ఠాగూర్ దన్సింగ్,దండు రాజేందర్, మహిళా మోర్చా జిల్లా నాయకురాలు వేముల సరస్వతి తదితరులు పాల్గొన్నారు.

## దొడ్డకొమురయ్య,చత్రపతి శివాజీ మహారాజు యదిలో



**టీ మీడియా, ఏప్రిల్ 3, ఓదెల :** పెద్దపెల్లి జిల్లా ఓదెల మండలంలోని కొలనూర్ రైల్వే గేట్ వద్ద సాయుధ పోరాట యోధుడు దొడ్డ కొమురయ్య జయంతి, చత్రపతి శివాజీ మహారాజ్ వర్ధంతి సందర్భంగా కొవ్వొత్తులతో ఘనంగా నివాళులర్పించిన తెలంగాణ ఉద్యమకారుల ఫోరం పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు %ు%కాంగ్రెస్ పార్టీ నాయకులు గుండేటి ఐలయ్య యాదవ్. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భూమి కోసం, భుక్తి కోసం, వెట్టిచాకిరి విముక్తి కోసం తెలంగాణ ప్రజల తెగువను, పోరాట స్ఫూర్తిని ప్రపంచానికి చాటిన నిప్పుకణిక దొడ్డి కొమురయ్య అని అన్నారు. భారత దేశం వీరత్వానికి ప్రతీకగా కొలుచుకునే యోధుడు శివాజీ అని తల్లి భారతావని విముక్తి కోసం అలుపెరుగని పోరాటం చేసిన గొప్ప దేశ భక్తుడు, హిందూ సామ్రాజ్యా స్థాపకుడు ఛత్రపతి శివాజీ మహారాజ్ అని అన్నారు. వారి స్ఫూర్తిని ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని కోరారు. ఆ మహనీయుల ఆశయాలను కొనసాగిస్తామని అన్నారు. వారిని తలచుకుంటూ గ్రామ ప్రజలతో కలిసి కొవ్వొత్తులతో ఘనంగా నివాళు లర్పించారు, ఈ కార్యక్రమంలో దొడ్డ శంకర్ , సతురి రాజేశం ,మద్దెల గట్టు యాదవ్, కసారపు శ్రీనివాస్ , సామ మోహన్ కుమార్, శివరామకృష్ణ, గడ్డం బన్నీ , ఈద కిషోర్ గంట శ్రీనివాస్ , ఓదెలు, మేకల కారక మోహన్ రెడ్డి, వేరముష్టి స్వప్న తదితరులు పాల్గొన్నారు.

## నకిలీ పట్టాలు పంపిణీ..

**టీ మీడియా, ఏప్రిల్ 3, మచిలీపట్నం:** ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చినా దొంగ పట్టాల పంపిణీ చేసినట్లు విచారణలో తేలడంతో మచిలీపట్నం 11 వ డివిజన్ వి ఆర్ ఓ శ్రీదేవిని సస్పెండ్ చేసినట్లు మచిలీపట్నం ఆర్ డి ఓ ఎం.వాణి తెలిపారు. మచిలీపట్నంలో దొంగ ఇళ్ల పట్టాల పంపిణీ వ్యవహారం మాజీ మంత్రి టిడిపి పొలిట్ బ్యూరో కొల్లు రవీంద్ర జిల్లా కలెక్టర్ కు పిర్యాదు చేశారు. ఈ ఆరోపణలపై జిల్లా జాయింట్ కలెక్టర్ ముగ్గురు అధికారుల బృందంతో విచారణ జరిపించారు. ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చిన తర్వాత కూడా గత నెల 28న ఎటువంటి హద్దులు, సర్వే నెంబర్, సంతకం లేకుండా వీఆర్ఓ శ్రీదేవి నకిలీ పట్టాలు పంపిణీ చేసినట్లు నిర్ధారించారు. రాజకీయ పార్టీల ప్రోద్భలంతోనే పట్టాలు రూపొందించినట్టు ఆర్డీవో వాణి వెల్లడించారు. విధుల్లో నిర్లక్ష్యపూరితంగా వ్యవహరించిన వీఆర్వో శ్రీదేవిని సస్పెండ్ చేసినట్టు తెలిపారు.

## కాటా ఇంటికి మంత్రి కొండా సురేఖ

- నీలం గెలుపుకు కృషి చేయాలని సూచన
- పార్టీ ఆదేశాలకు అనుగుణంగా పనిచేస్తానని వెల్లడించిన కాటా



**టీ మీడియా, ఏప్రిల్ 3, పటాన్ చెరు పటాన్ చెరు :** నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కాటా శ్రీనివాస్ గౌడ్ నివాసానికి తెలంగాణ రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి, మెదక్ పార్లమెంట్ ఇంచార్జ్ కొండా సురేఖ, మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి నీలం మధు ముదిరాజ్ తో కలిసి వెళ్లారు. ఈ సందర్భంగా కాటా శ్రీనివాస్ గారితో సమావేశమై వచ్చే పార్లమెంటు ఎన్నికల్లో నీలం మధు గెలుపు కోసం కృషి చేయాలని సూచించారు. పటాన్చెరు నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీకి అత్యధిక మెజార్టీ వచ్చే విధంగా కలిసి పనిచేయాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం కాట శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ పార్టీ ఆదేశాలకు అనుగుణంగా మెదక్ పార్లమెంట్ పరిధిలో ఎంపీ అభ్యర్థి నీలం మధు గెలుపు కోసం శక్తివంచన లేకుండా కృషి చేస్తానని వెల్లడించారు.

## నేర,చట్ట వ్యతిరేక కార్యకలాపాల నియంత్రణ కోసం "ఆపరేషన్ గరుడ" ప్రారంభం

- డ్రోన్ లతో పట్టణం లో పెట్రోలింగ్



**టీ మీడియా, ఏప్రిల్ 3, పెద్దపల్లి:** పెద్దపల్లి పోలీస్ స్టేషన్ లో బుదవారం రామగుండం పోలీస్ కమిషనర్ ఎం. శ్రీనివాస్ ఐపిఎస్.,పెద్దపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో "ఆపరేషన్ గరుడ" పేరుతో డ్రోన్ పెట్రోలింగ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ... అసాంఘీక శక్తుల నిర్మూలనకు,నేరాల నియంత్రణ, ప్రజల భద్రత, లా అండ్ ఆర్డర్ దృష్ట్యా పెద్దపల్లిలో ప్రయోగాత్మకంగా ఆపరేషన్ గరుడ మొదలు పెట్టమని రామగుండం పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాస్ తెలియజేశారు.సిపి రామగుండంలో చార్జ్ తీసుకున్న తర్వాత మొదటిసారి పెద్దపల్లి పోలీస్ స్టేషన్ సందర్శనకు వచ్చినప్పుడు సిబ్బంది వివిధ డ్యూటీ లో ఉండి కొన్ని సందర్భలలో ప్రత్యేక నిఘా ఉంచడం ఇబ్బంది ఉంటుంది కనుక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి పోలిసింగ్ కి సహాయం పొందే విధంగా డ్రోన్ ద్వారా ఏరియల్ సర్వే చేయాలనే ఉద్దేశ్యం తో "ఆపరేషన్ గరుడ" కార్యక్రమం అనుకోవడం జరిగింది. ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలోని ఒక పట్టణం ను పూర్తి స్థాయిలో పర్యవేక్షణ చేయడం తక్కువ సమయం లో డ్రోన్ ద్వారా సాధ్యం అవుతుంది. ఎవరైనా గొడవలకు పాల్పడిన, చట్ట వ్యతిరేకమైన చర్యలకు పాల్పడిన వీడియోలు, ఫోటోల ఆధారాలతో వారిపై కేసులు నమోదు చేయడం జరుగుతుంది అన్నారు. పెద్దపల్లి పట్టణ కేంద్రంతోపాటు శివారు ప్రాంతాల్లో అసాంఘీక కార్యకలాపాలు జరగకుండా ఉండెదుకు ఆపరేషన్ గరుడ పేరిట డ్రోన్లతో పెట్రోలింగ్ నిర్వహించి ప్రత్యేక నిఘా ఉంటుందని భవిష్యత్తు లో కమిషనరేట్ వ్యాప్తంగా అమలు చేస్తామన్నారు. ప్రజల భద్రత, నేరాల నియంత్రణ లో భాగంగా పోలీస్ వారికీ తమ వంతు సహాయం గా లీడ్ బ్యాంకు జిల్లా మేనేజర్ చెగొండ వెంకటేష్ ఆపరేషన్ గరుడ కోసం ఉపయోగించే డ్రోన్ కోసం ఆర్థికంగా సహాయం చేయడానికి ముందుకు రావడం జరిగింది.వారిని సీపీ గారు ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ అడ్మిన్ సి.రాజు, స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ రాఘవేంద్ర రావు, పెద్దపల్లి ఏసిపి కృష్ణ ,సీఐ కృష్ణ,ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ సత్యనారాయణ,ఎస్ఐ లు లక్ష్మణ్‌రావు,మల్లేష్ తోపాటు సిబ్బంది పాల్గొన్నారు.

## వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం



**టీ మీడియా, ఏప్రిల్ 3, ఓదెల :** దళారులకు వరి ధాన్యం అమ్ముకొని మోసపోవద్దని, ఆరిన ధాన్యాన్ని సెంటర్లో పోసుకొని అమ్ముకోవాలని రైతులకు సూచించారు. పెద్దపెల్లి జిల్లా, ఓదెల మండలంలోని కొలనూర్, ఓదెల,పొత్కపల్లి గ్రామాలలో ఐకెపి ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి రవీందర్ ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి డిఆర్ డిఓ మాట్లాడుతూ..దాన్యం కనీస మద్దతు ధర ఏ గ్రేడు 2203/-, సాధారణ రకం కు 2183/- ధర కలదు.కావున రైతులు నాణ్యత ప్రమాణాలు పాటించి ధాన్యాన్ని బాగా ఆరబెట్టి చెత్త, తాలు, మట్టి పెడలు, రాళ్ళు లేకుండా శుభ్రపరచాలన్నారు,తేమ 17 %శాతం కంటే తక్కువగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ భాస్కర్, డీపీఎం రవి, ఎపిఎం లతా మంగేశ్వరి, ఏఈవో ఉయ్యాల కిరణ్ కుమార్, సీసీలు మారెళ్ళ శ్రీనివాస్, విజయ, రాజకుమారి, మల్లయ్య, కొమురయ్య, ఆపరేటర్ పవన్ కుమార్, అకౌంటెంట్ భవాని లతోపాటు కమిటీ సభ్యులు, బుక్ కీపర్స్,రైతులు, హమాలీలు పాల్గొనడం జరిగింది.

## పార్లమెంట్ ఎన్నికల తర్వాత బీఆర్ఎస్ భూస్థాపితం : జూపల్లి



**టీ మీడియా, ఏప్రిల్ 3,నాగర్ కర్నూల్:** రాబోయే పార్లమెంట్ ఎన్నికల తర్వాత బీఆర్ఎస్ భూస్థాపితం అవుతుందని రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు కీలక వ్యాఖ్యలు చేశారు. బుధవారం నాగర్ కర్నూల్ పార్లమెంట్ నియోజకవర్గ ముఖ్య కార్యకర్తల సన్నాహ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన సందర్భంగా ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మంత్రి మాట్లాడారు.. కరువుకు కారణం కాంగ్రెస్ పార్టీ అని కేసీఆర్ అంటుండు.. 800 పుస్తకాలు చదివి ఆయనకు మతి భ్రమించిందని ఎద్దేవా చేశారు. వానకాలం తర్వాత మేము అధికారంలోకి వచ్చినం. నీళ్లు లేకుండా రాయలసీమకు తరలించింది మీరు. పదేళ్లలో గుర్తురాని రైతులు ఇప్పుడు గుర్తొచ్చారా..? పదేళ్ల నుంచి నీవు ఎందుకు ఇవ్వలేదు పంట నష్టం. మీ ప్రభుత్వంలో కరువు, పిడుగు పడితే,పంట నష్టం ఇచ్చినట్లయితే నడి బజార్లో నేను ఏ శిక్షకైనా సిద్ధం అని సవాల్ విసిరారు.

## రెరా మాజీ కార్యదర్శి శివ బాలకృష్ణకు బెయిల్



**టీ మీడియా, ఏప్రిల్ 3, హైదరాబాద్:** రెరా మాజీ కార్యదర్శి శివ బాలకృష్ణకు ఏసీబీ కోర్టు బెయిల్ మంజూరు చేసింది. ఆదాయానికి మించిన ఆస్తుల కేసులో జనవరి 25న శివ బాలకృష్ణ అరెస్టయిన విషయం తెలిసిందే. నిర్ణీత 60 రోజుల్లో ఛార్జిషీట్ వేయకపోవడంతో శివబాలకృష్ణకు కోర్టు బెయిల్ ఇచ్చింది. రూ.లక్ష, ఇద్దరు వ్యక్తుల పూచీకత్తుతో బెయిల్ మంజూరు చేసింది. అయితే, అనుమతి లేకుండా దేశం విడిచి వెళ్లరాదని శివబాలకృష్ణకు ఆదేశించింది. ఆయన సోదరుడు శివ నవీన్‌కు సైతం బెయిల్‌ను ఇచ్చింది. ఇంతకు ముందు శివబాలకృష్ణ బెయిల్ పిటిషన్ దాఖలు చేయగా.. కోర్టు కొట్టివేసింది. ఆదాయానికి మించిన ఆస్తుల కేసులో శివ బాలకృష్ణ అరెస్ట్ అయిన విషయం తెలిసిందే.

## నీటి ఎద్దడి లేకుండా చూసుకోవాలి...



**టీ మీడియా, ఎప్రిల్ 3, రేవల్లి :** వేసవిని దృష్టిలో ఉంచుకొని మండలంలోని అన్ని గ్రామాలలో త్రాగు నీటి ఎద్దడి లేకుండా అధికారులు చర్యలు చేపట్టాలని జిల్లా రెవెన్యూ కలెక్టర్ నగేష్ అన్నారు. బుధవారం పంచాయతీ రాజ్, మండల స్పెషల్ ఆఫీసర్లు, మిషన్ భగీరథ ఆఫీసర్లు, ఎంపీడీవో ఆఫీసర్లు, తాసిల్దార్ ఆఫీసర్లతో త్రాగునీటి సరఫరా, వడదెబ్బల సమస్యలపై రివ్యూ మీటింగ్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామాలలో తాగునీటి సక్రమంగా జరుగుతుందా, ఎక్కడైనా తాగునీటి సమస్యలు ఉన్నాయ అని అధికారులతో చర్చించారు. ఈ వేసవిలో తాగునీటి సమస్యలు తలెత్తకుండా అధికారులు సత్వర చర్యలు చేపట్టాలన్నారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రిలో వసతులను పరిశీలిస్తూ, వైద్యులకు సరైన భోజనం, త్రాగునీటి సదుపాయాలు కల్పిస్తున్నార అని వైద్య అధికారులను అడిగి తెలుసుకున్నారు. వైద్యుల పట్ల తగిన జాగ్రత్తలు తీసుకుంటూ, వచ్చే రోగులకు హాస్పిటల్లో మంచినీటి సదుపాయం కల్పించాలని అదేశించారు. ఈ కార్యక్రమంలో స్థానిక తాసిల్దార్ లక్ష్మీ దేవి, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

## బీజేపీకి బీఆర్ఎస్ ఎంత కప్పం కడుతోందో కేటీఆర్ చెప్పాలి: మంత్రిశ్రీధర్ బాబు



**టీ మీడియా, ఏప్రిల్ 3,హైదరాబాద్:** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అనుచిత వ్యాఖ్యలు సరికాదని మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. ఫోన్ ట్యాపింగ్ విచారణలో అన్ని అంశాలు బయటకు వస్తాయని హెచ్చరించారు. కేటీఆర్ ఎవరికైనా నోటీసులు ఇవ్వాలనుకుంటే ఇచ్చుకోవచ్చునని స్పష్టం చేశారు. పద్ధతి ప్రకారమే విచారణ జరుగుతుందని, కాంగ్రెస్ ప్రభుత్వం పద్ధతి ప్రకారం పని చేస్తుందన్నారు. ఏమైనా అంటే ఢిల్లీకి కప్పం కడుతున్నారని అంటున్నారని%ొ% అలాంటప్పుడు బీజేపీకి బీ టీంగా ఉన్న బీఆర్ఎస్ ఎంత కప్పం కడుతోందో చెప్పాలని నిలదీశారు. కాంగ్రెస్ ఇచ్చిన ప్రతి హామీని నిలబెట్టుకుంటుందన్నారు. మిషన్ భగీరథ ఓ తప్పుడు స్కీం అని విమర్శించారు. మిషన్ భగీరథ కంటే ముందే తాము ప్రతి ఊరికి నీళ్లు ఇచ్చామన్నారు. దానిని ధ్వంసం చేసింది ఎవరో చెప్పాలన్నారు. రూ.45వేల కోట్లు ఖర్చు చేసినా నీటికి ఎందుకు ఇబ్బంది వస్తోందని ప్రశ్నించారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో అందరూ బయటకు వస్తారన్నారు. బీఆర్ఎస్ హయాంలో అందరి ఫోన్లను ట్యాప్ చేశారని మండిపడ్డారు. విచారణలో అన్నీ బయటకు వస్తాయన్నారు. లోక్ సభ ఎన్నికల్లో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ 14 సీట్లు గెలుచుకుంటుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. తమకు ఎక్కువ సీట్లు వస్తాయనే బీఆర్ఎస్ తమపై దుష్ప్రచారం చేస్తోందన్నారు. తాము ప్రజల డబ్బును ప్రజలకే ఖర్చు చేస్తున్నామన్నారు. నీటి అవసరాలను దృష్టిలో ఉంచుకొని ప్రణాళికలు రూపొందించినట్లు చెప్పారు.

# పెన్షన్లు ఇవ్వకపోవడంతో ఆగ్రహం

### -వేచివున్న వృద్ధుడు మృతి





**టీ మీడియా, ఏప్రిల్ 3, అమరావతి :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా పెన్షన్ల కోసం గ్రామ, వార్డు సచివాలయాలు వద్ద లబ్ధిదారులు పడిగాపులు కాచారు. పెన్షన్లు ఇవ్వకపోవడంతో వారు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పలు చోట్ల వృద్ధులు స్పృహ తప్పి పడిపోయారు. సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు పింఛన్ల పంపిణీ బుధవారం ఉదయం గ్రామ, వార్డు సచివాలయాలలో ప్రారంభం కావాల్సి ఉంది. పింఛన్ల పంపిణీ విషయం తెలుసుకున్న లబ్ధిదారులు పట్టణ, గ్రామీణ ప్రాంతాలలో సచివాలయాల వద్ద వేచి ఉన్నారు. అయితే ఇప్పటికీ పింఛన్ల పంపిణీకి సంబంధించిన నగదు సంబంధిత అధికారులకు అందలేదన్నది సమాచారం. మధ్యాహ్నం మూడు గంటల తర్వాత ఏ నిమిషమైనా నగదు వస్తుందని, ఆ మేరకు పింఛన్ల పంపిణీ ప్రారంభమవుతుందని అధికారులు చెబుతున్నారు. దీంతో సచివాలయాల వద్ద లబ్ధిదారులు సాయంత్రం వరకు వేచి ఉండాల్సిన పరిస్థితి నెలకొనడంతో వారు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

**పెన్షన్ కోసం వేచివున్న వృద్ధుడు మృతి**

తిరుపతి జిల్లా చంద్రగిరి నియోజకవర్గం, ఎర్ర వారి పాలెం మండలంలోని నెరబైలు సచివాలయం దగ్గర పింఛను తీసుకోవడానికి వేచి ఉన్న వృద్ధుడు షేక్ అసం సాహెబ్ కళ్ళు తిరిగి పడిపోవడంతో స్థానికంగా ఉన్న ప్రభుత్వాసుపత్రికి తీసుకెళ్లే లోగా మార్గమధ్యంలోనే చనిపోయినట్టు స్థానికులు తెలిపారు దీనికి సంబంధించి పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.తిరుపతి జిల్లా రామచంద్రాపురం మండలం నెత్త కుప్పం గ్రామ సచివాలయం వద్ద పింఛన్ల కోసం వేచి ఉన్న వృద్ధులు. సచివాలయ సిబ్బంది నగదు తీసుకురావడానికి బ్యాంకులకు వెళ్లి ఉన్నారు. 12 గంటల అవుతున్న పింఛన్ల పంపిణీ కార్యక్రమం ప్రారంభం కాలేదు.

అల్లూరి జిల్లా - అరకులోయ రూరల్ : ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో నేటి నుంచి పింఛన్ పంపిణీ కార్యక్రమం జరుగుతాయని అధికారులు ఆదేశాల మేరకు జారీ చేశారు. అరకువేలి మండలం లోతేరు పంచాయితీ పరిధి తోటవలస, వివిధ గ్రామనికి చెందిన పింఛన్ల దారులు మూడు, నాలుగు కిలోమీటర్లు దూరంలో పింఛన్లు ఇస్తారని భావించి వృద్ధులు,వికలాంగులు లోతేరు గ్రామ సచివాలయం వద్ద కు కాలినడన చేరుకున్నారు. అయితే సచివాలయ సిబ్బందికి డబ్బులు అందలేదని వారు బ్యాంకుల నుంచి డబ్బులు విత్ డ్రా చేసుకుని రావడానికి వెళ్లారని మధ్యాహ్నం తర్వాత అంటూ మధ్యాహ్నం తర్వాత రావాలంటూ కొన్ని సచివాలయాల్లో సిబ్బంది చెపుతున్నారు.

**స్పృహ కోల్పోయిన వృద్ధుడు**

కృష్ణా జిల్లా చల్లపల్లి గ్రామంలో సచివాలయం 3 పరిధిలోని ఎస్టీ కాలనీకి చెందిన పొన్నా సుబ్బారావు బుధవారం ఉదయం పెన్షన్ కు వెళుతూ స్పృహ కోల్పోయి రోడ్డు పక్కన పడి ఉన్నాడు. గమనించిన స్థానికులు 108కి సమాచారం అందించారు. అతనిని చల్లపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

ఏలూరు జిల్లా కైకరం-2 సచివాలయం వద్ద ఫించన్ పెన్షన్ దారులు బుధవారం పడి గాపులు కాచారు. పెన్షన్లు ఉదయం 9 గంటలకు ఇస్తారని అధికారులు చెప్పడంతో ఉంగుటూరు మండలంలో సచివాలయం కార్యాలయం వద్ద పెన్షన్ దారులు పడిగాపులు కాచారు. మధ్యాహ్నం 2 గంటల తర్వాత పెన్షన్లు ఇస్తామని అధికారులు తీరుబడిగా చెప్పడంతో పెన్షన్ దారులు నిరాశతో వెనుతిరిగి వెళ్ళిపోయారు.శ్రీకాకుళం జిల్లా -సంతబొమ్మాళి : నేటి వరకు పెన్షన్ అమౌంట్ జమ అకౌంట్ కు కాకపోవడంతో పెన్షన్ దారులు ఇబ్బందులు పడుతున్నారు. ప్రభుత్వం నేటి నుండి పెన్షన్ లుకు సచివాలయం వద్ద సచివాలయం సిబ్బంది పెన్షన్ పంపిణీ చేస్తారని ప్రభుత్వం చెప్పినప్పటికీ ఎటువంటి ఏర్పాటులు చేయలేదని పెన్షన్ దారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

అనంతపురం జిల్లా - నార్పల : మండల కేంద్రంలోని స్థానిక సచివాలయం వద్ద పలువురు వృద్ధులు పింఛన్ డబ్బుల కోసం పడిగాపులు కాస్తున్నారు. ఈనెల మూడవ తేదీ వాలంటీర్లు కాకుండా సచివాలయ ఉద్యోగులే సచివాలయాల వద్ద పింఛన్లు పంపిణీ చేస్తారని అధికారులు తెలిపారు ఉదయం నుండే పలువురు వృద్ధులు సచివాలయాల వద్ద పించన్ డబ్బుల కోసం ఎదురుచూస్తూ కూర్చున్నారు. ఎండలకు పింఛన్ కోసం వచ్చిన పండుటాకులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు.

## వివాహానికి హాజరైన చిన్నారెడ్డి



**టీ మీడియా, ఏప్రిల్ 3, వనపర్తి బ్యూరో :** ఖిల్లా ఘణపురం మండలం వెంకటంపల్లి గ్రామానికి చెందిన దేవరిశెట్టి నారాయణ కూతురు వివాహానికి హాజరైన రాష్ట్ర ప్లానింగ్ బోర్డ్ వైస్ చైర్మన్ డాక్టర్ జిల్లెల్ల చిన్నారెడ్డి నూతన వధూవరులను ఆశీర్వదించినారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు విజయ్ కుమార్, జిల్లా వికలాంగుల కమిటీ అధ్యక్షుడు గంజాయి రమేష్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు మదన్మోహన్, డాక్టర్ సిల్, జిల్లా అధ్యక్షులు నరేందర్ గౌడ్, జిల్లా సోషల్ మీడియా కోఆర్డినేటర్ ఎం దేవన్న యాదవ్, సురేందర్ , యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు జయకర్, చిట్యాల లింగస్వామి, యాదయ్య, ప్రభాకర్ రెడ్డి, అజీమ్, తిరుపతయ్య, నరేష్ తదితరు కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## అభివృద్దే నా లక్ష్యం, అవినీతి అంతమే నా ఆశయం

- ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్



**టీ మీడియా, ఏప్రిల్ 3, గోదావరిఖని:** అభివృద్దె నా లక్ష్యం, అవి నీతి అంతమే నా ఆశయం అని రామగుండం ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్ తెలిపారు. బుధవారం ఎమ్మెల్యే మాట్లాడుతూ గత 25 సంవత్సరాలుగా లక్ష్మీ నగర్ ను అసమర్థ పాలకుల వల్ల మాస్టర్ ప్లాన్ ను అమలు పరచలేకపోయారన్నారు. లక్ష్మీ నగర్ ను ప్రధాన వ్యాపార కేంద్రంగా మలచి అభివృద్ధి దిశగా తీసుకెళ్లడానికి ముందడుగు వేషానన్నారు. మన ప్రాంతంపై ప్రేమ కలిగి, మన ప్రాంత అభివృద్ధిని కాంక్షించే ప్రతి ఒక్కరూ దయచేసి సహకరిస్తే మన ఊరు బాగుంటుందని తెలిపారు. రాబోయే తరాల భవిష్యత్తుకు బంగారు బాటలు వేయడానికి కార్యచరణ మొదలు పెట్టానన్నారు. తాత్కాలిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న చిరు వ్యాపారులకు హోల్సేల్ అండ్ రిటైల్ వ్యాపారస్తులకు కచ్చితంగా న్యాయం చేస్తానని అన్నారు. ఈ అభివృద్ధి విషయంలో మా పార్టీ నాయకులకు కానీ, కార్యకర్తలకు కానీ, ఎటువంటి ఆర్థిక లావాదేవీలలో అక్రమ షాపుల కేటాయింపులలో అసలే భాగస్వామ్యం ఉండదన్నారు . ఒకవేళ ఎవరైనా ఇలాంటి అక్రమ కార్యకలాపాలు కు పాల్పడితే సహించనన్నారు.చట్టం తన పని తాను చేసుకు పోతుందని పేర్కొన్నారు. మన ప్రాంతాన్ని అభివృద్ధి దిశగా కృషి చేస్తుంటే కొంతమంది అభివృద్ధి నిరోధకులు దుష్ప్రచారానికి పాల్పడుతున్నారని, చిరు వ్యాపారులారా తస్మాత్ జాగ్రత్త అలాంటి వారి మాటలు నమ్మి మోసపోకండి అని పిలుపునిచ్చారు. ముఖ్యంగా ఈ అభివృద్ధికి సహకరిస్తున్న చిరు, హోల్సేల్, రిటైల్, అండ్ వీధి వ్యాపారులకు, సింగరేణి సంస్థ అధికారులకు, మున్సిపల్ అధికారులకు,సిబ్బందికి, పోలీసు సిబ్బందికి, కాంగ్రెస్ పార్టీ నాయకులకు, కార్యకర్తలకు ముఖ్యంగా రామగుండం నియోజకవర్గ ప్రజలకు ఆయన పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు.

## కిన్నెర మొగులయ్య కళకు ఫిదా అయిన సీఎం రేవంత్ రెడ్డి



**టీ మీడియా, ఏప్రిల్ 3,హైదరాబాద్:** కిన్నెర వాయిద్యం అనగానే.. తెలంగాణలో చాలామందికి దర్శనం మొగులయ్య గుర్తుకువస్తారు. తరాలు మారుతున్నా.. కొత్త కొత్త టెక్నాలజీ పుట్టుకొస్తున్నా ఆనాటి కళను వెలుగులోకి తీస్తూ కిన్నెరకు విశేష గుర్తింపు తీసుకొచ్చారాయన. ఆయన సేవలకు కేంద్రం ప్రభుత్వం గుర్తించి పద్మశ్రీ అవార్డు కూడా ఇచ్చింది. ఇక బీఆర్ఎస్ ప్రభుత్వం కూడా గుర్తించి ఆయన కు ఆర్థికసాయం చేసింది. తాజాగా మొగిలయ్య తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హైదరాబాద్ లో ఆయన నివాసంలో కలుసుకున్నారు. సీఎం ముందు కిన్నెర కళను ప్రదర్శించడంతో స్వయంగా చూసి ఫిదా అయ్యారు. పుట్టిండో పులి పిల్ల.. పాలమూరు జిల్లాలోన అంటూ పాటను పాడారు. ఆ తర్వాత రేవంత్ రెడ్డి మొగులయ్య వివరాలను అడిగి తెలుసుకున్నారు. మొగిలయ్య వెంట తెలంగాణ మంత్రి కొండ సురేఖ కూడా ఉన్నారు.

## నరేంద్ర మోదీని మూడవ సారి ప్రధానమంత్రి లక్ష్యం

-బిజెపి మహబూబ్ నగర్ పార్లమెంట్ అభ్యర్థి



**టీ మీడియా, ఏప్రిల్ 3,మహబూబ్ నగర్ :** షాద్ నగర్ పట్టణంలో బిజెపి మహబూబ్ నగర్ పార్లమెంట్ కో కన్వీనర్ అందాపురం నర్సింహా గౌడ్ గారి ఆధ్వర్యం లో ఫరూఖ్ నగర్ మండలం, షాద్ నగర్ టౌన్ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించడం జరిగింది.ఈయొక్క కార్యక్రమానికి ముఖ్య అతిథి గా బిజెపి మహబూబ్ నగర్ పార్లమెంట్ అభ్యర్థి శ్రీమతి అరుణమ్మ పాల్గొనడం జరిగింది.ఈయొక్క కార్యక్రమాన్ని ఉద్దేశించి డికెఅరుణనరేంద్ర మోదీ మూడవ సారి ప్రధానమంత్రి కావాలని యావత్ దేశం మొత్తం వెయ్యి కళ్ళ తో ఎదురు చూస్తున్నారని అన్నారు.అవినీతి మచ్చ లేని నాయకుడిగా శత్రు దేశాలకు వణుకు పుట్టించే విదంగా మోదీ గారి నిర్ణయాలతో శత్రు దేశాలు ఆదలి పోతున్నాయని అన్నారు.4 వందల సీట్లు దాటుతున్నాయని అన్ని సర్వేలు చెప్తున్నాయని అన్నారు.మనం చేయాల్సిందల్లా మోదీ గారు చేపట్టిన ప్రజా సంక్షేమ పథకాలను ప్రతి గడప కు చేరవేయాలని కోరారు.షాద్ నగర్ నియోజకవర్గం నుండి అత్యధిక మెజార్టీ ఇచ్చి పార్లమెంట్ కు నన్ను పంపిస్తే షాద్ నియోజకవర్గం అభివృద్ధి చేసుకుందాం అని అన్నారు.ఈయొక్క కార్యక్రమం లో శ్రీవర్ధన్ రెడ్డి గారు అందె బాబయ్య గారు, పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి గారు,దేపల్లి అశోక్ గౌడ్,భూపాల చారి, మనోహర్ రెడ్డి, చెంది మహేందర్ రెడ్డి, వెంకటేష్ గుప్త,శేరి విష్ణువర్ధన్ రెడ్డి, వంశీకృష్ణ, ఇస్నాతి శ్రీనివాస్,లష్కర్ నాయక్,మల్ చలం మురళి, హరి భూషణ్, దొడల వెంకటేష్ యాదవ్,ఋషికేష్, మరియు ఫరూఖ్ నగర్ మండలం, షాద్ నగర్ టౌన్ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## దొంగతనం చేస్తుండగా హుండీలో ఇరుక్కుపోయిన చెయ్యి



**టీ మీడియా, ఏప్రిల్ 3,కామారెడ్డి:** గుడిలో చోరీకి ప్రయత్నించిన ఓ వ్యక్తి తన చెయ్యి హుండీలో ఇరుక్కుపోవడంతో అడ్డంగా దొరికిపోయాడు. కామారెడ్డి జిల్లా బిక్కనూరు మండలం రామేశ్వరపల్లిలో ఈ ఘటన చోటు చేసుకుంది. స్థానికంగా ఉన్న మాసుపల్లి పోచమ్మ ఆలయంలో పనిచేసే సురేశ్ హుండీ దొంగతనానికి ప్రయత్నించాడు. దీనికోసం హుండీపై భాగాన్ని ధ్వంసం చేసి అందులో ఉన్న నగదును తీసేందుకు లోపల చెయ్యి పెట్టాడు. అంతే.. అతని చెయ్యి హుండీలోనే ఇరుక్కుపోయింది. ఎంత ప్రయత్నించిన బయటకు రాలేదు. దాంతో తప్పించుకునే మార్గంలేక అక్కడే ఉండిపోయాడు. ఇక ఉదయం గుడికి వచ్చిన భక్తులు చూసి పోలీసులకు సమాచారం అందించారు. కాగా, ఈ ఘటన తాలూకు వీడియో బయటకు రావడంతో ఇప్పుడు నెట్టింట వైరల్ అవుతోంది.

## ప్రియాంకతో కలిసి వయనాడ్‌లో నామినేషన్ దాఖలు చేసిన రాహుల్ గాంధీ




**టీ మీడియా, ఏప్రిల్ 3,వయనాడ్ :** కేరళలోని వయనాడ్ నుండి కాంగ్రెస్ నాయకుడు రాహుల్ గాంధీ బుధవారం (ఏప్రిల్ 03) లోక్ సభ ఎన్నికల కోసం నామినేషన్ దాఖలు చేశారు. భారీ రోడ్ షో నిర్వహించిన అనంతరం తన నామినేషన్ పత్రాలను దాఖలు చేశారు రాహుల్ గాంధీ. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి, అతని సోదరి ప్రియాంక గాంధీ కూడా పాల్గొన్నారు. రాహుల్ గాంధీ 2019 ఎన్నికల్లో వయనాడ్ నుంచి నాలుగు లక్షల ఓట్ల భారీ మెజార్టీతో గెలుపొందారు. ఇక బీజేపీ ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కె. సురేంద్రన్‌ను ఇక్కడి నుంచి పోటీకి దింపింది. 2024 లోక్‌సభ ఎన్నికల రెండో విడతలో వయనాడ్‌లో ఏప్రిల్ 26న పోలింగ్ జరగనుంది.రాహుల్ గాంధీ హెలికాప్టర్‌లో వయనాడ్‌లోని ముప్పైనాడ్ అనే గ్రామానికి చేరుకుని, రోడ్డు మార్గంలో కలపేటకు చేరుకున్నారు. ఉదయం 11 గంటలకు కల్‌పేట నుంచి ఆయన రోడ్‌షో ప్రారంభించారు. రోడ్ షోలో వేలాది మంది కాంగ్రెస్ కార్యకర్తలు, కార్యకర్తలు పాల్గొన్నారు. మధ్యాహ్నం సివిల్ స్టేషన్ దగ్గర రోడ్ షో ముగించిన తర్వాత రాహుల్ గాంధీ తన నామినేషన్ పత్రాలను జిల్లా కలెక్టర్‌కు సమర్పించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్యనేతలు ప్రియాంక గాంధీ, కేసీ వేణుగోపాల్, దీపా దాస్ మున్షీ, కన్హయ్య కుమార్, రాష్ట్ర అసెంబ్లీలో ప్రతిపక్ష నేత వీడీ సతీశన్, కేపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎంఎం హసన్‌లతో కలిసి ఆయన రోడ్ షో నిర్వహించారు. ఈ సందర్భంగా రాహుల్ మాట్లాడుతూ ఐదేళ్ల క్రితం వయనాడ్‌కు వచ్చానని, ఆ సమయంలో కొత్తగా వచ్చానని, నన్ను మీ కుటుంబంలో సభ్యుడిగా చేసుకున్నారన్నారు. వాయనాడ్ ప్రజలు ఎంతగానో ఆదరించారు అని రాహుల్ అన్నారు. వాయనాడ్‌లోని ప్రతి వ్యక్తి ప్రేమ, ఆప్యాయత, గౌరవంతో స్వంత వ్యక్తిగా చూసుకున్నారని మరోసారి ఎంపీగా గెలిపించాలని రోరారు.వయనాడ్‌లో రెండో దశలో ఓటింగ్ జరగనుంది. ఏప్రిల్ 26న అక్కడ పోలింగ్ జరగనుంది. గత ఎన్నికల్లో సీపీఐ అభ్యర్థి పీపీ సునీర్‌పై రాహుల్ గాంధీ పోటీ చేశారు. అయితే ఇక్కడ రాహుల్ గాంధీ దాదాపు 4 లక్షలకు పైగా ఓట్లతో గెలుపొందారు. ఈసారి ఆయన బీజేపీ అభ్యర్థి కే సురేంద్రన్‌తో తలపడుతున్నారు. ప్రస్తుతం కేరళ బీజేపీ అధ్యక్షుడిగా ఉన్నారు. ఆసక్తికరమైన విషయమేమిటంటే భారతీయ జనతా యువమోర్చా వయనాడ్ జిల్లా అధ్యక్షుడిగా ఆయన రాజకీయాలు ప్రారంభించారు. గత లోక్‌సభ ఎన్నికల్లో కె. సురేంద్రన్ పతనంతిట్ట నుంచి పోటీ చేసినా ఓటమి చవిచూడాల్సి

## నీటి సమస్యను పరిష్కరించాలి

-నిర్లక్ష్యం చేస్తే చర్యలు తప్పవు

-ఎమ్మెల్యే డాక్టర్ రాజేష్ రెడ్డి



**టీ మీడియా, ఏప్రియల్ 3, తాండూరు** :వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని ప్రజలకు తాగునీటి సమస్య లేకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే డాక్టర్ రాజేష్ రెడ్డి ఆదేశించారు నియోజకవర్గం లోని తాడూర్ మండల పరిషత్ సర్వసభ్య సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎండలు బాగా ఉన్న సందర్భంగా గ్రామాలలో ప్రజలకు నీటి సమస్య తలెత్తకుండా గ్రామస్థాయి అధికారులతో మండల స్థాయి అధికారులు సమీక్షలు నిర్వహించివెంటనే చర్యలు తీసుకోవాలని నీటి సమస్యపై తనకు ఫిర్యాదులు అందుకే సహించేది లేదని హెచ్చరించారు. అవసరమైన గ్రామాలలో బోర్లు వేయడం మరియు ట్యాంకుల ద్వారా నీటిని సరఫరా చేయాలనిసూచించారు ఈ సమావేశంలో ప్రజాప్రతినిధులు అధికారులు పాల్గొన్నారు.

## ప్రమాదవశాత్తు అదుపుతప్పి బోల్తా పడ్డ లారీ



**టీ మీడియా, ఏప్రిల్ 3, మహానంది:** నంద్యాల గిద్దలూరు జాతీయ రహదారి నల్లమల్ల అడవి ప్రాంతం పచ్చర్ల సమీపంలో మిర్చిలోడుతో వెళ్తున్న లారీ ప్రమాదవశాత్తు అదుపుతప్పి రక్షణ దిమ్మెలను ఢీకొని బోల్తా పడిన సంఘటన బుధవారం చోటుచేసుకుందని ప్రయాణికులు తెలిపారు. ఈ ఘటనలో ఎవరికి ఎటువంటి ప్రమాదం చోటు చేసుకోలేదని తెలిపారు. ఆళ్లగడ్డ నుంచి గుంటూరు మిర్చి యార్డుకు వెళ్తున్న సమయంలో ఈ ఘటన చోటుచేసుకుందన్నారు. సంఘటన స్థలానికి మహానంది రోడ్డు భద్రత విభాగం సిబ్బంది చేరుకొని సహాయక చర్యలు చేపట్టారు.

## జిన్నారంలో ఊపందుకుంటున్న బిజెపి ప్రచారం

- గడపగడపన ఘన స్వాగతం పలుకుతున్న ప్రజలు



**టీ మీడియా, ఏప్రిల్ 3, జిన్నారం :** జిన్నారం మండల బిజెపి అధ్యక్షులు కొత్త కాపు జగన్ రెడ్డి ఆధ్వర్యంలో మెదక్ బీజేపీ పార్లమెంట్ అభ్యర్థి రఘునందన్ రావు కి మద్దతుగా గడ్డపోతారం, కాజిపల్లి గ్రామపంచాయతీలలో ఇంటింటి ప్రచారం నిర్వహించిన జిన్నారం మండల బీజేపీ నాయకులు ముఖ్య అతిథులుగా సంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు వంగేటి ప్రతాప్ రెడ్డి, మాజీ జిల్లా కన్వీనర్ నర్సింగరావు, జిన్నారం మండలం ఉపాధ్యక్షులు సతీష్ రాజు గౌడ్ ప్రధాన కార్యదర్శులు రాజు వెంకటేష్, శంకర్ సీతారాజు యాదవ్ మహేష్ బండి వెంకటేష్ నవీన్ పద్మారావు అగ్రహారం వెంకటేష్ కొండరాజు పలనాటి శ్రీను లడ్డు, శ్రీశైలం,నవీన్ మండల శాఖ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగింది.

## బిజెపి ఎంపీ అభ్యర్థిగా గోమాసను గెలిపించాలి



**టీ మీడియా, ఏప్రిల్ 3, గోదావరిఖని:** పెద్దపల్లి బిజెపి ఎంపీ అభ్యర్థిగా గోమాస శ్రీనివాసును గెలిపించాలని, బుధవారం రామగుండం బిజెపి నాయకురాలు కందుల సంధ్యారాణి పిలుపునిచ్చారు. రామగుండం నియోజకవర్గం గోదావరిఖని ఎల్బీనగర్ స్టేడియంలో వాకర్సును కలిసి, ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా సంధ్యారాణి మాట్లాడుతూబిజెపి అభ్యర్థిగా పోటీ చేస్తున్న గోమాస శ్రీనివాసు నాయకత్వాన్ని బలపరచాలని,కమలం గుర్తుకు ఓటు వేసి కమలం వికాసానికి తోడ్పాటు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. అధికార దాహంతో పనిచేసే పార్టీలు కారు,చేయి అని అన్నారు. మోసపూరిత హామీలు ఇచ్చే నాయకుల మాటలు నమ్మొద్దని తెలిపారు. దేశంలో వికసిస్తున్న కమలానికి ఓటుతో మద్దతు తెరపాలని కోరారు. బిజెపి గెలుపు ద్వారానే దేశ,రాష్ట్ర అభివృద్ధి మరింత ముందుకు సాగుతుందని తెలిపారు. మోడీ నాయకత్వంలో పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గం అభివృద్ధి గోమాస ద్వారా సాధ్యమని ప్రజలందరూ విశ్వసిస్తున్నారని పేర్కొన్నారు. ఎన్నికల ప్రచారంలో కందుల సంధ్యారాణి తో పాటు బిజెపి నాయకులు మెరుగు హనుమంతు గౌడ్, గాండ్ల ధర్మపురి, రామన్న, సంజీవ్, పాకాల నరసింహారెడ్డి, రాజు, శ్రీనివాస్, స్వామి, మహేష్, విశ్వాస్, ప్రవీణ్ గౌడ్, కుమారస్వామి, పిడుగు కృష్ణ, నరహరి, సత్యనారాయణ, శ్యామ్ పటేల్, నారాయణ, ఉషాలు, శ్రీనివాస్, రాజు, అశోక్, ఆకాష్ గౌడ్, రమేష్, ధర్మాజీ, వినయ్, ఉపేందర్, సురేష్, తదితరులు పాల్గొన్నారు.

## అమెరికాలో తెలుగు విద్యార్థి మృతి



**టీ మీడియా, ఏప్రిల్ 3,పర్చూరు :** అమెరికాలో జరిగిన రోడ్డు ప్రమాదంలో బాపట్ల జిల్లా పర్చూరు మండలం బోడవాడ గ్రామానికి చెందిన ఆచంట రేవంత్ (22) అనే యువకుడు మృతి చెందారు. బోడవాడకు చెందిన ఆచంట రఘు, వరలక్ష్మిల కుమారుడు రేవంత్ చైన్నైలో బిటెక్ పూర్తిచేసుకొని గత సంవత్సరం డిసెంబర్‌లో ఎంఎస్ కోసం అమెరికాకు వెళ్లారు. వాషింగ్టన్ డకోట స్టేట్ యూనివర్సిటీలో ఉన్నత విద్య అభ్యసిస్తున్నారు. రేవంత్ తల్లి కొన్నాళ్ల క్రితం మరణించగా, అతని తండ్రి ఆచంట రఘుబాబు ఫిజియోథెరపిస్టుగా పనిచేస్తున్నారు. మృతుడి బంధువుల వివరాల మేరకు %ొ% భారత కాలమాన ప్రకారం %ొ% మంగళవారం తెల్లవారుజామున రేవంత్ తన ముగ్గురు స్నేహితులతో కలసి పుట్టినరోజు వేడుకలకు హాజరయ్యేందుకు కారులో ప్రయాణిస్తుండగా.. వాతావరణం ఒక్కసారిగా మారింది. మైనస్ డిగ్రీల సెంటీగ్రేడ్ ఉష్ణోగ్రత నమోదు కావడంతో రోడ్డుపై గడ్డకట్టిన మంచు, దట్టమైన పొగ కారణంగా కారు బోల్తాపడింది. ఈ ప్రమాదంలో రేవంత్ అక్కడికక్కడే మృతి చెందగా, మరో ముగ్గురికి తీవ్రగాయాలయ్యాయి. రేవంత్ మరణవార్త విన్న బంధువులు, కుటుంబీకులు శోకసంద్రంలో మునిగారు. దీంతో బోడవాడలో తీవ్ర విషాదం నెలకొంది.